
తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 104
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 30-10-2023




## జయభేరి అక్షర తూటా



తుంగతుర్తికి మొత్తం దళిత బంధు ఇస్త.
ధరణి తీసేయ్యం... రైతు బంధు ఇస్తం...
సమాజాన్ని ఆదుకునేందుకు
పెన్షన్లు.. గోర్లు.. బర్లు.. బార్లు.. చేపలు.. కేసిఆర్

ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు...
ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం..
ఒంటరి మహిళలకు రు 500.
ప్రతి మహిళకు రు 2500... ఖర్గే

బిజెపి.. బీసీ ముఖ్యమంత్రిని చేస్తా..
ఉద్యమకారులు దెబ్బతిన్నరు గెలిపించుకోండి..
మీకు అదిస్తం, ఇస్తాం అని అంటున్నరే..

విద్యా, ఉపాధి గురించి ఎవరు మాట్లాడట్లే?
ఉద్యమంలో విద్యార్థులు లేరా..!?
అర్హులైన విద్యార్థులకు ఉపాధి అవకాశం వద్దా..!?
విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం కనపడడం లేదా..!?
ముసల్దానికి పింఛన్ ఇచ్చి ఉపాధి ఎగ్గొట్టే...
అని బాహాటంగానే దుమ్మెత్తి పోస్తున్నరు తెలంగాణ జనాలు..

అయినా....
కుక్కలకు బిస్కెట్లు వేసినట్టు,
నాయకులు ఓటర్లకు బిస్కెట్లు ఎస్తున్నరు.
ప్చ్... గిప్పుడే తుమ్ము రావల్నా...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




# ఆనాడు వీళ్ళ వల్లే అన్యాయం

రైతులకు మూడు గంటల కరెంట్ చాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని సీఎం కేసీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ఏం చేసింది, భవిష్యత్ లో ఏం చేస్తుందనే చర్చ గ్రామాల్లో జరగాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బంధు, ధరణి పోర్టల్ తీసేస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. కోదాడ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్...కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. రైతు బంధు వృథా అని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారని, ధరణి పోర్టల్ తీసేస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారన్నారు. ధరణి తీసేస్తే రైతు బంధు, రైతు బీమా ఎలా వస్తుందని కేసీఆర్ ప్రశ్నించారు. కోదాడలో పంటపొలాలకు నీరు రావాలంటే ఒకప్పుడు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నీటి సమస్యలు తీరాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలన్నారు. కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తామన్నారు. కోదాడకు మూడేళ్లుగా కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో కరవు, కర్ఫ్యూలు లేవన్నారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 5 గంటల కరెంట్ మాత్రమే ఇస్తోదన్నారు. 24 గంటలు కరెంట్ ఇచ్చే తెలంగాణకు వచ్చి కర్ణాటకలో రైతులకు 5 గంటలే కరెంట్ ఇస్తున్నామని సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారని సీఎం కేసీఆర్ అన్నారు.

## ఆనాడు నోరు మూసుకున్న దద్దమ్మలు కాంగ్రెసోళ్లు కోదాడ సభలో కేసీఆర్ ఫైర్



'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో



'జయభేరి' రాజకీయ విశ్లేషణ ... 4 లో



## ఇచ్చిన హామీలు ఏమయ్యాయ్ కేసీఆర్

జయభేరి, హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంతో విడదీయలేని అనుబంధం ఇందిరమ్మకు సొంతం అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. సంగారెడ్డిలో ఇందిరా గాంధీ కాలు మోపి యావత్ దేశంలో కాంగ్రెస్ పార్టీకి జీవం పోశారన్నారు. మెదక్ నుంచి ఎంపీగా నిలబడి, సంగారెడ్డితో అనుబంధంతో ఆమె గెలిచి దేశానికి ఆమె ప్రధానమంత్రి అయ్యారన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేదల కోసం చేసిన పని దేశంలో మరెవరూ చేయలేరన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో మల్లికార్జున ఖర్గే ప్రసగించారు. పేదలను ఆదుకోవడంలో బీఆర్ఎస్ విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారన్నారు. ప్రధాని మోదీ పాలనలో కార్పొరేట్లు మాత్రమే బాగుపడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, ఉద్యోగాల భర్తీ చేయడంలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మల్లికార్జున ఖర్గే అన్నారు.
కాంగ్రెస్ పార్టీలో హైదరాబాద్‌లో ఎన్నో జాతీయ సంస్థలు నెలకొల్పిందని, వాటితో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని మల్లికార్జున ఖర్గే అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చిందని, ఇప్పుడు ఇచ్చిన 6 గ్యారెంటీలను కూడా తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, పావలా వడ్డీ రుణాలు అంటూ మిగతా 2 లో

## మళ్ళీ కేసీఆర్ గెలిస్తే హుకుంలే



జయభేరి, మేడ్చల్ :
గజ్వేల్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ గెలిస్తే న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యం గెలిచినట్టు.
గజ్వేల్ లో ఎవరు గెలిస్తే వారిది ప్రభుత్వం వస్తుంది అని సెంటిమెంట్ ఉంది. మనం గెలవాలి ఆ పరంపర కొనసాగాలని ఆశిస్తున్నా. గజ్వేల్ లో మనకు కనపడని మద్దతు ఉంటుంది. కండువా వేసుకోని కార్యకర్తలు అనేక మంది మనకు అండగా ఉంటారు. కేసీఆర్ కుటుంబం తప్ప తెలంగాణలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. కేసీఆర్ నిజాం సర్కార్ కంటే ఎక్కువ హుకుం జారీచేసి, దౌర్జన్యం చేసి అధికారం హస్తగతం చేసుకొంటున్నారు. రాసిపెట్టుకోండి.. మళ్ళీ కేసీఆర్ గెలిస్తే హుకుంలే ఉంటాయి. దీనిని నిలువరించాలి. గజ్వేల్లో అవసరం లేకున్నా గుంజుకున్న వ్యవసాయ భూములు అన్నీ వాపస్ ఇస్తాం. భూములు ఇచ్చిన వారికి ఇవ్వాల్సిన బకాయిలు అన్నీ అందిస్తాం.
షామీర్ పేటలోని ఈటల రాజేందర్ నివాసంలో గజ్వేల్ నియోజకవర్గం బీజేపీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం అయిన ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్లో ముందుగా మిమ్ముల్ని ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తారు. వినకపోతే హెచ్చరికలు జారీ చేస్తారు. అదీ వినకపోతే ప్రత్యక్షంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారు. వాటన్నిటినీ తట్టుకొనేందుకు మానసికంగా సిద్ధంగా ఉండాలని మిగతా 2 లో

## మును గో.. డౌట్..

సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల రణరంగం మొదలైంది... అన్నిటికంటే భిన్నంగా మునుగోడు నియోజకవర్గం ఇప్పుడు రసవత్తరంగా మారనుంది.. ఎందుకో ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా ... 2 లో

2 కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్
సీనియర్ నేత నాగం జనార్దన్ రెడ్డి రాజీనామా

4 పార్టీల మేనిఫెస్టోల మతలబు ఏమిటి?

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆనాడు వీళ్ళ వల్లే అన్యాయం

వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని సీఎం కేసీఆర్ అన్నారు. ఏం చేశారు, భవిష్యత్‌లో ఏం చేస్తారని ఓటర్లు ఆలోచించాలన్నారు. ఓటు ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అన్న కేసీఆర్... పంట పొలాలు ఎండాలా, పండాలా అనేది ఓటు నిర్ణయిస్తుందన్నారు. తెలంగాణ రాక ముందు నాగార్జున సాగర్ నీళ్ల కోసం రైతులు తన దగ్గరకు వచ్చారని, 24 గంటల్లో రైతులకు నీళ్లు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చామన్నారు. నాగార్జున సాగర్ పేరు నందికొండ ప్రాజెక్టు అని, ఏళేశ్వరం దగ్గర ప్రాజెక్టు కట్టాల్సింది కానీ అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి దిగువన ప్రాజెక్టు కట్టారని కేసీఆర్ ఆరోపించారు.
తెలంగాణ నిజాం పాలన నుంచి బయటపడి బూర్గుల నాయకత్వంలో కాంగ్రెస్ పాలనలోకి వెళ్తే, ఆ తర్వాత కాంగ్రెస్ కుటిల నీతితో ఆంధ్రతో కలిపేశారని సీఎం కేసీఆర్ విమర్శించారు. సమైక్యాంధ్రలో కాంగ్రెస్ పాలకులు తెలంగాణను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ సాగుబడిని పట్టించుకోకుండా ఆంధ్రాకు నీళ్లు తరలించారని ఆరోపించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా అప్పటి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని మండిపడ్డారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఊడగొట్టింది ఎవరు? తెలంగాణలో ప్రాజెక్టులను కట్టకుండా ఆపింది ఎవరు? తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా మారు మాట్లాడకుండా నోరు మూసుకుని పడి ఉన్న దద్దమ్మలు ఎవరంటూ కాంగ్రెస్ పై కేసీఆర్ ధ్వజమెత్తారు. 2001లో గులాబీ జెండా ఎగరేసి అన్యాయాలపై పోరాటం చేసే వరకూ అడిగిన వాళ్లే లేరన్నారు. సమైక్య రాష్ట్రంలో ముఖ్యమంత్రులతో కొట్లాడి నల్లగొండ జిల్లాకు నీళ్లు తీసుకువచ్చానన్నారు. కాళేశ్వరం జలాలను మూసీ దాటించి సముద్రంలో కలిపితే తెలంగాణకు నీళ్ల కరువు ఉందని కేసీఆర్ అన్నారు.

## ఇచ్చిన హామీలు ఏమయ్యాయ్ కేసీఆర్

ఇచ్చిన హామీలను కేసీఆర్ నేరవేర్చలేదని ఖర్గే విమర్శించారు. పండించిన పంటలను అమ్ముకోలేక కల్లాల్లోనే రైతులు చనిపోతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు.

**రేవంత్ రెడ్డి విమర్శలు**

సంగారెడ్డి గంజ్ మైదానంలో కాంగ్రెస్ విజయభేరీ బస్సు యాత్రలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. అందుకే సోనియా మరోసారి పూనుకొని ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని నిర్ణయం తీసుకున్నారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను చూపిస్తామని డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్ సవాల్ విసిరితే కేటీఆర్ తోక ముడిచారని విమర్శించారు. కర్ణాటకకు వెళ్లడానికి బస్సు రెడీగా ఉందని, ప్రగతి భవన్ కు రావాలో, ఫామ్ హౌజ్ కు రావాలో కేసీఆర్ చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మేడిగడ్డ బ్యారేజీ గుండా పోతూ బీఆర్ఎస్ కట్టిన నాణ్యతలేని ప్రాజెక్ట్ చూద్దామన్నారు. పనిమంతుడు పందిరి వేస్తే కుక్క తోక తాకి కూలిందన్నట్లు మేడిగడ్డ పరిస్థితి ఉందని రేవంత్ విమర్శలు చేశారు. వీళ్లను జైలో వేసి చిప్ప కూడు తినిపించాలన్నారు.

## మళ్ళీ కేసీఆర్ గెలిస్తే హుకుంలే

బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఈటల రాజేందర్. ఈ తక్కువ సమయంలో నేను ఇంటింటింకి వెళ్ళి దండం పెట్టే అవకాశం లేదు. కార్యకర్తలుగా రోజూ మీరే ఆ పని చెయ్యాలి. ప్రతి మూడు రోజులకి ఒకసారి గ్రామంలో ఊరేగింపు చేయండి. బయటినుండి వచ్చే నాయకులతో కార్యక్రమాలు చేయండి. నేను కూడా అన్ని గ్రామాలకి వస్తాను, దండం పెడతాను. కాంగ్రెస్ ఒక కుటుంబ పార్టీ నెహ్రూ నుండి రాహుల్ వరకు కుటుంబసభ్యులు నడిపిస్తున్నారు. BRS బ్రతికి ఉన్నంతవరకు వారి కుటుంబసభ్యులే పార్టీ అధ్యక్షులు ఉంటారు. వారే ముఖ్యమంత్రులుగా ఉంటారు తప్ప వేరే వారికి అవకాశం ఇవ్వరు. ఒక బీసీని ప్రధానమంత్రి చేసిన ఘనత బీజేపీది. మొదటిసారి 27 మంది ఓబీసీ మంత్రులు కేంద్ర క్యాబినెట్ లో అవకాశం కలిపించిన ప్రధాని మన నరేంద్రమోడీ. 12 మంది ఎస్సీలు, 8 మంది ఎస్టీలు, 5 మంది మైనారిటీలు, 11 మంది మహిళా మంత్రులు ఉన్న క్యాబినెట్ నరేంద్రమోదీ గారిది. దేశ చరిత్రలో ఇంత పెద్దఎత్తున బడుగు బలహీన మైనారిటీ వర్గాల వారికి అవకాశం కలిపించిన సందర్భం లేదు. వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అబ్దుల్ కలాంని రాష్ట్రపతి చేసుకున్నాం. ఒక మేధావిని, మిస్సైల్ మాన్ ను, మైనారిటీ బిడ్డను చేసుకున్న ఘనత బీజేపీ. నరేంద్రమోడీ వచ్చాక మొదటి సారి దళితబిడ్డ కోవింద్ ని, రెండవసారి ఆదివాసీ మహిళ ముర్ము ని దేశ అత్యున్నత స్థాయిలో కూర్చోబెట్టారు. మొన్న అమిత్ షా బీజేపీని ఆశీర్వదించండి ఒక బీసీ బిడ్డను ముఖ్యమంత్రిని చేసుకుందాం అని పిలుపునిచ్చారు. దీనికి సాహసం కావాలి. నాయకుడు అందరివాడిగా ఉండాలి, పొత్తుల సద్దిలా ఉండాలి. అప్పుడే గొప్ప నాయకుడు అవుతారు. ప్రతి కార్యకర్త పార్టీ జెండాకు ఒనరే. కార్యకర్తలే పార్టీకి బలం. కార్యకర్త ఎంత ఇబ్బంది వచ్చినా రాజీపడరు. బరిగీసి కొట్లాడుతారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ గెలిస్తే న్యాయం, ధర్మం, ప్రజాస్వామ్యం గెలిచినట్టు. మూడవ తారీఖున అధర్మం మీద ధర్మం విజయం సాధించి దసరా పండుగా జరుపుకోబోతున్నాం. ఎమ్మెల్యే పదవి అమ్మ అయ్య ఇచ్చేది కాదు. ప్రజలు ఆత్మను ఆవిష్కరించి పెట్టిన భిక్ష.
గజ్వేల్ లో ఎవరు గెలిస్తే వారిది ప్రభుత్వం వస్తుంది అని సెంటిమెంట్ ఉంది. మనం గెలవాలి ఆ పరంపర కొనసాగాలని ఆశిస్తున్నా. గజ్వేల్లో నేను పోటీచేయడంతో సర్పంచ్, ఎంపీటీసీలకు గౌరవం పెరిగింది. అందరికీ పైసలు అందాయి. నేను ఇక్కడికి రాకపోయి ఉంటే ఈ పైసలు వచ్చేవా ? ఇది వారికి.. ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పండి. మనకు కనపడని మద్దతు ఉంటుంది. కండువా వేసుకోని కార్యకర్తలు అనేక మంది మనకు అండగా ఉంటారు. ఆశావర్కర్, గ్రామకార్యదర్శి, VRA, VRO, సుంకరి, మున్సిపల్ కార్మికులు, VOA లు, ఆర్టీసీ కార్మికులు ఎంత ఇబ్బంది పడ్డారో వారు మర్చిపోరు. సమ్మె చేస్తే బెదిరించి విరమింపచేసారు తప్ప డిమాండ్స్ నెరవర్చలేదు. వారందరూ ప్రతీకారం తీర్చుకుంటారు. గ్రామకార్యదర్శి సమ్మె చేస్తే వారి అత్తగారింటికి ఫోన్ చేసి మీ అల్లుడు ఉద్యోగం ఊడిపోతుంది అని బెదిరించారు. భార్యకు ఫోన్ చేసి బెదిరించారు. హుకుం జారీ చేసి ఉద్యోగాల్లో తిరిగి చేర్పించుకున్నారు. ఆర్టీసీ 39 మంది కార్మికులు చనిపోయిన కనికరించలేదు. మోకాళ్ళమీద కూర్చిని వేడుకున్నా చలించలేదు. కేసీఆర్ కుటుంబం తప్ప, తెలంగాణలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. కేసీఆర్ కి ఓటు వేసిన పాపానికి గజ్వేల్లో 30 వేల కుటుంబాలు రోడ్డున పడ్డారు. వారంతా శపించడానికి సిద్ధంగా ఉన్నారు. గొర్లమందల మీద తోడేలు పడ్డట్టు పడతారు. మానసికంగా సిద్ధంగా ఉండండి. బిగపట్టుకొని పని చేసుకుందాం. అధికారులు ఎవరైనా చట్టానికి లోబడి పనిచెయ్యకపోతే వారికి ఖచ్చితంగా పనిష్మెంట్ ఉంటుంది. వాళ్ళ తాత జగీరుకాదు. కేసీఆర్ నిజాం సర్కార్ కంటే ఎక్కువ హుకుం జారీచేసి, దౌర్జన్యం చేసి అధికారం హస్తగతం చేసుకొంటున్నారు. రాసి పెట్టుకోండి.. మళ్ళీ కేసీఆర్ గెలిస్తే హుకుంలే ఉంటాయి. దీనిని నిలువరించాలి. ఒక్క ఓటు రెండు పెన్షన్లు... గొప్ప మానిఫెస్టో అందిస్తాం. గజ్వేల్ చుట్టుపక్కల కూరగాయలు పండిస్తారు. కేసీఆర్ వచ్చాక డ్రిప్, స్ప్రింక్లర్ సబ్సిడీ ఎత్తివేశారు. ఒక్క రైతుబంధు ఇచ్చి అన్నీ బంధ్ పెట్టిన చరిత్ర కేసీఆర్ ది. బీజేపీ వచ్చాక వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ పునరుద్ధరిస్తాం. కౌలురైతులను ఆదుకుంటాం. ప్రతిపేదవానికి, ఏ వృత్తిలో ఉన్నా 5 లక్షల భీమా అందిస్తాం. ఆక్సిడెంట్ కి మాత్రమే కాదు, సాధారణ మరణంకు కూడా అందిస్తాం. నరేంద్ర మోదీ గారు అనేక స్కీంలు అందిస్తున్నారు, వాటిని పేరుమార్చి వీరు అందిస్తున్నారు. కేంద్రప్రభుత్వ అండదండలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టిస్తాం. ఒక్క కొలోతరుగులేకుండా ధాన్యం కొంటాం. నిరుద్యోగులకు జాబ్ కాలెండర్ ప్రకటిస్తాం. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పైరవీలకి ఆస్కారం లేకుండా ఉద్యోగ పరీక్షలు నిర్వహిస్తాం. గల్ఫ్ కార్మికులకు గొప్ప పాలసీ తీసుకువస్తాం. ఇక్కడకి వస్తున్న కంపెనీలలో తెలంగాణ పిల్లలకి అవకాశం ఇచ్చేలా చూస్తాం. చదువుకున్న పిల్లలకి వారి కాళ్లమీద నిలబడేలా స్కీమ్ తీసుకువస్తాం. గజ్వేల్లో అవసరం లేకున్నా గుంజుకున్న భూములు అన్నీ వాపస్ ఇస్తాం. భూములు ఇచ్చిన వారికి ఇవ్వాల్సిన బకాయిలు అన్నీ అందిస్తాం అని ఈటల రాజేందర్ అన్నారు.

# మును గో.. డౌట్..

**సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల రణరంగం మొదలైంది... అన్నిటికంటే భిన్నంగా మునుగోడు నియోజకవర్గం ఇప్పుడు రసవత్తరంగా మారనుంది.. ఎందుకో ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా ...**
**'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్**




✍ జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్ర ఎన్నికల చరిత్రలోనే మునుగోడుకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది.. ఎందుకంటే మునుగోడు నియోజకవర్గంలో జరిగే ఎన్నికలకు మరి అంత ప్రాధాన్యత ఉందన్నమాట... ఆ ప్రాధాన్యతే డబ్బు మద్యం మటన్ చికెన్ ఇలా చెప్పుకుంటూ పోతే సవాలక్ష... సరే తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలకు ఇప్పటికే ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్టు కూడా సమాచారం.. ఎలాగైనా హ్యాట్రిక్ కొట్టాలనే ఉద్దేశంతోనే ఆత్మీయ సమ్మేళనాలు అలాగే జూన్ 2 నుంచి 20 రోజులపాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు.. ఏదైతేనేం ఎలాగో అలాగా తెలంగాణ నియోజకవర్గాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలను ఏకతాటి పైకి తీసుకురావడానికి ఈ తతంగం అంతా...

**బీఆర్ఎస్ లో అక్కడక్కడ అసమ్మతి గళాలు వినిపిస్తున్న వాటన్నింటిని సద్దు మనిపేందుకే ఈ కార్యక్రమాలన్నీ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు.. మరి ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గంలో నిన్నగాక మొన్ననే ఉప ఎన్నిక ద్వారా ఎన్నికైన శాసనసభ్యులు కూసుకుంట్ల భవితవ్యమే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారుతుంది... ఎందుకంటే ఉప ఎన్నికలో విచ్చలవిడిగా డబ్బు మద్యం మటన్ చికెన్ ప్రజలకు అందుబాటులో ఉంచి వారికి విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయేలా చేసి ఓట్లు దండుకున్నారని ఆరోపణలు ప్రతిపక్షాల నుండి వినిపిస్తున్న అవేవీ పట్టించుకోకుండా చకచక ప్రమాణ స్వీకారం చేసేసారు.. మునుగోడు నియోజకవర్గంలో ఉప ఎన్నిక బీఆర్ స్ కు కలిసి వచ్చిన ఇప్పుడు రానున్న సార్వత్రిక ఎలక్షన్లో అధికార పార్టీకి మింగుడుపడని నిజం ప్రత్యక్షంగా కనిపిస్తోంది.**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ రానేవచ్చింది... ఇప్పటికే ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆయా నియోజకవర్గాల్లోని శాసనసభ్యులు ప్రజలకు చేరువగా ఉండేందుకు నానా యాతనలు పడుతున్నారు.. ఇక మునుగోడు నియోజకవర్గంలో ప్రజలు మునుపటి దాని కంటే ఎక్కువగా ఆశించే స్థాయిలో కనిపిస్తున్నారనే విషయం ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం. గతంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తాను గెలవడానికి తెలంగాణ పాలకవర్గం మొత్తం చెమటోడిస్తే గాని ఆయన గెలుపు సాధ్యం కాలేదు. అలాంటిది ఇప్పుడు ఎవరి గెలుపు కోసం వాళ్లు ప్రయత్నించుకునే దశలో కూసుకుంట్లకు ఎవరు తోడు నిలుస్తారు అనే ప్రశ్న ఇప్పుడే శాసనసభ్యుని మనసులో తొలిచి వేస్తుంది.. నిజమే ఉప ఎన్నికలు పాలకవర్గం వచ్చి చెమటోడ్చి కష్టపడితే గాని పూసుకుంట్ల గెలుపు సాధ్యం కాలేదు. అలాంటిది ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో ఇప్పటికే అధికార పార్టీ నేతలపై అసమ్మతి వర్గం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలో మరల గులాబీ జెండా ఎగిరేదెలా అనే అనుమానాలకు పక్కా రుజువు కనిపిస్తోంది.. ఇక ఇదిలా ఉంటే ఆయన నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు ప్రతి పథకంలో కమిషన్లు నేతలు దండుకున్నారనే ఆరోపణలు సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలిసేలా ప్రయత్నం చేస్తున్నారు.. ఇది చూసి తెలంగాణ అధినాయకత్వం పట్టించి పట్టించుకోనట్టుగానే నటిస్తున్న కొంతమంది ఎమ్మెల్యేలపై సీఎం ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నట్టుగా తెలుస్తోంది... మునుగోడు నియోజకవర్గం లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఇక ఓటమి భయం పట్టుకున్నట్టుగా కనిపిస్తోంది. ఎందుకంటే గతంలో శాసనసభ్యులుగా పనిచేసిన అనుభవం ఉన్న ఉప ఎన్నికల్లో గెలవడానికి నానా యాతన పడ్డాడు. దీన్ని ఆసరా చేసుకుని ఈసారి ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ బిజెపి మరి గట్టి పోటీని ఇచ్చే అవకాశం ఇక్కడ కనిపిస్తోంది... అదే పోటీ గనుక బలంగా వస్తే ఇక మునుగోడు నియోజకవర్గంలో అధికార పార్టీ ఆశలు వదులుకోవాల్సిందేనా!?
నిజానికి మునుగోడు నియోజకవర్గానికి అంత ప్రాధాన్యత గతంలో లేదు. కేవలం ఉప ఎన్నిక పుణ్యమా అని తెలంగాణ ప్రజానీకం అదృష్టంతా మునుగోడు నియోజకవర్గం పై పడింది. అదే ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. గతంలో కంటే ఇప్పుడు మరి ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల్లో ఎవ్వరి బాధ వాళ్ళు పడాల్సిందే అన్నట్టుగా తెలంగాణ సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆయా నియోజకవర్గాల్లో శాసనసభ్యులు ప్రజల్లోకి కచ్చితంగా వెళ్లాల్సిందే.. కాదు కూడదు లేదు అంటే శాసన సభ్యత్వం పై ఆశలు వదులుకోవాల్సిందే.. ఇక మునుగోడు నియోజకవర్గం పై అధికార పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టకపోతే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలంగాణ రాజకీయాలనుంచి తప్పుకునే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.. ఎందుకంటే తెలంగాణలో అధికార పార్టీ హ్యాట్రిక్ కొట్టాలి అనే ఆలోచనతో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో ముందుకు పోతున్న ఈ తరుణంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే కేవలం మునుగోడు నియోజకవర్గం పైనే ఉంది అనేది ప్రజాభిప్రాయం... మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే ప్రజల మధ్యనే ఉంటూ వస్తున్న ప్రజలు ఇప్పుడు కూసుకుంట్లను నమ్మడానికి సుముఖంగా లేరనేది పబ్లిక్ టాక్... చూద్దాం మునుగోడు నియోజకవర్గ ఇప్పుడు ఎవరికి దక్కుతుందో అనేది త్వరలోనే తెలుస్తోంది... ఇక ఈసారి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మరోసారి ఎన్నికల పండగ రానే వస్తుంది అని సంకేతాలు ప్రజల్లోకి వెళుతున్నాయి.. మునుగోడు ప్రజలారా అంత సంబర పడిపోకండి ఈసారి అంత డబ్బు అంత మద్యం అంత సీకను అంత మటను దొరకదు మరి... ఎందుకంటే సార్వత్రిక ఎలక్షన్లో కూసుకుంట్ల దగ్గర అంత డబ్బు ఇప్పుడు లేదంట మరి... అటు పార్టీ అభివృద్ధికి సర్దాలే ఇటు సొంత నియోజకవర్గంలో ప్రజలకు సర్దాలే... ఏం చేస్తాం నా కర్మ అనుకుంటూ కాలాన్ని నెట్టుకుపోవాల్సిందే తప్ప ఒక్కసారి పద్మవ్యూహం లోకి వెళ్లిన తర్వాత తిరిగి రావడం ఉండదనేది పాపం ఎమ్మెల్యే కి తెలిసినట్టు లేదు...

**మునుగోడు నియోజకవర్గం ఎన్నిక ఇప్పుడు ప్రధానంగా తెలంగాణ అన్ని నియోజకవర్గాల కంటే ప్రాధాన్యత సంతరించుకుంది.. ఎందుకంటే ఇక్కడి ప్రజలు చైతన్యవంతులుగా ఉంటారు కాబట్టి.. వారికి నచ్చినట్టుగా వారికి ఇష్టం వచ్చినట్టుగా ఓట్లు ఇక్కడ వేస్తారు అనే భావన మునుగోడు నియోజకవర్గ అధికార ప్రతిపక్ష నాయకుల్లో బలంగా నాటుకుపోయింది.. ఏది ఏమైనా అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గమే అధికార పార్టీకి చెప్పులో రాయిగా మారింది..**

మును గో డౌట్ గానే మిగులుతుందా!?
లేదంటే అధికారాన్ని చేజిక్కించుకుంటుందా!?
ఇంకోవైపు అనూహ్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేను తప్పు చేశా సరిదిద్దుకునేందుకే తిరిగి కాంగ్రెస్ లోకి చేరుతున్న కేసీఆర్ను ఓడించడమే నా ఏకైక లక్ష్యం అని చిలక పలుకులు పలకడం అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని అనగదొక్కడం రెండు ఒకేసారి జరుగుతున్నాయి.. అంటే మునుగోడులో కాంగ్రెస్ గెలిచే అవకాశాలున్న పరస్పర వ్యతిరేకతల మధ్య కాంగ్రెస్ ఓటమిపాలయ్యేనా!?
అదే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దీన్ని ఆసరా చేసుకుని ఏమైనా మంత్రం వేస్తే ఏమో చెప్పలేం గుర్రం ఎగరవచ్చు అనే విధంగా విజయం చేరకమానదు...



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్



## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్
### సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి రాజీనామా

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. నాగర్ కర్నూల్ టికెట్ కేటాయించకపోవడంతో అసంతృప్తితో ఉన్న నాగం జనార్ధన్ రెడ్డి... కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. టికెట్ కోసం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేతల దృష్టికి తీసుకెళ్లినా టికెట్ పై హామీ దక్కకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తనయుడు రాజేష్ రెడ్డికి నాగర్ కర్నూల్ టికెట్ కేటాయించింది కాంగ్రెస్. దీంతో ఆగ్రహానికి గురైన నాగం, తన అనుచరులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి ఆదివారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తన రాజీనామా లేఖను పంపించారు. నాగం త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతారని ప్రచారం జరుగుతోంది. సోమవారం సాయంత్రం మంత్రి హరీశ్ రావు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరుతారని తెలుస్తోంది. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బలమైన నేతగా ఉన్న ఎర్ర శేఖర్.. కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎర్ర శేఖర్ బీఆర్ఎస్ లో చేరారు. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఎర్ర శేఖర్ చేరికతో పాలమూరులో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని ప్రకటించారు. గతంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న కేసీఆర్ తో కలిసి పనిచేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆర్థిక స్థితిగతులను పెంచేలా ఆత్మగౌరవంతో బతికేలా అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యంగా ముదిరాజ్ లను ఆర్థికంగా స్థితి మంతులను చేసేందుకు చేపట్టిన కార్యక్రమాలను భవిష్యత్తులో ముందుకు తీసుకుపోయేందుకు కేసీఆర్ నాయకత్వంలో నడిచేందుకు ఈరోజు పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఒకప్పుడు దయనీయంగా ఉన్న ముదిరాజ్ ల జీవితాలు బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం చేపట్టిన చేపల పంపిణీ, మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టుల వంటి కార్యక్రమాల వలన గుణాత్మక మార్పు వచ్చిందని, మత్స్య సంపద విపరీతంగా పెరిగిందని ఎర్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు బీసీల కోసం చేపట్టిన అనేక అద్భుతమైన కార్యక్రమాలు పట్ల కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## సీపీఎస్, జీపీఎస్ రద్దు చేయాల్సిందే
## ఉపాధ్యాయుల ధర్నా



✍ జయభేరి, విజయవాడ :

సీపీఎస్ రద్దు చేస్తామని మోసం చేసి జీపీఎస్ అనే మరో మోసపూరిత విధానాన్ని ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో టీచర్లు ధర్నా చేపట్టారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. పాదయాత్ర సమయంలో సీపీఎస్ రద్దు చేస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పడం తగదని ఉపాధ్యాయులు అంటున్నారు. సీపీఎస్‌ను రద్దు చేయకుండా జీపీఎస్ తీసుకురావడం సరికాదని ఏపీటీఎఫ్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసే వరకూ తమ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఉద్యమం ద్వారానే ఓపీఎస్ విధానాన్ని సాధించుకుంటామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున టీచర్లు విజయవాడకు చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు.
సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు చేయాలని ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే సీపీఎస్ రద్దు అసాధ్యమని తేల్చిచెప్పిన ప్రభుత్వం... ఓపీఎస్ స్థానంలో జీపీఎస్(గ్యారంటీడ్ పింఛన్ స్కీమ్) రూపొందించింది. జీపీఎస్ బిల్లును అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఆమోదించింది. అనంతరం ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో.. జీపీఎస్ అమల్లోకి వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జీపీఎస్ పై ఉద్యోగుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. జీపీఎస్ ద్వారా మూలవేతనంలో 50 శాతం మేర పింఛన్ చెల్లించేలా టాప్ అప్ మొత్తాన్ని కలుపుతామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీంతో పాటు యాన్యూటీ మొత్తం తగ్గితే కనీస పింఛన్ రూ.10 వేలు చెల్లించేలా టాప్ అప్ కలిపి మొత్తం చెల్లిస్తామని బిల్లులో పేర్కొంది. దీంతో పాటు డీఆర్ కూడా ప్రకటించింది. 60 శాతం ఇచ్చే స్పౌజ్ పింఛన్ తగ్గిన మొత్తాన్ని భర్తీచేస్తామని ప్రభుత్వం జీపీఎస్ లో స్పష్టంచేసింది. అయితే జీపీఎస్ ద్వారా ఉద్యోగుల ప్రయోజనాలు పొందేందుకు పదవీ విరమణ చేస్తే కనీసం పదేళ్ల సర్వీస్ చేసి ఉండాలనే నిబంధన ఉంది. ఒకవేళ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తే కనీసం 20 ఏళ్ల సర్వీసు ఉండాలని పేర్కొంది.
ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తెచ్చిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు యూనిఫాం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. అయితే సాధారణ దుస్తులతో వస్తున్న ఉద్యోగులకు పై అధికారులు షోకాజ్ నోటీసులిస్తున్నారు. యూనిఫాం వేసుకోలేదన్న కారణంతో ఐదుగురు కార్యదర్శులకు కృష్ణా జిల్లా కంకిపాడు ఎంపీడీవో రెండ్రోజుల క్రితం మోమోలు జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులకు 2021లో రాష్ట్ర ప్రభుత్వం ఏకరూప దుస్తులు అందించింది. ఒక్కో ఉద్యోగికి మూడు జతలకు సరిపడా మెటీరియల్ ఇచ్చింది. అనంతరం రెండేళ్లుగా దుస్తులు సరఫరా చేయలేదు. పాత దుస్తులు చాలా వరకు పాడైన కారణంగా కొందరు ఉద్యోగులు సాధారణ దుస్తులతో విధులకు వస్తున్నారు. ఇలా సాధారణ దుస్తులతో వచ్చిన వారిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నూతన ఏకరూప దుస్తులు ఇవ్వకుండా మోమోలు జారీ చేయడంపై ఉద్యోగులు అసహనంతో ఉన్నారు.

# కలుషితం అవుతున్న పెద్ద చెరువు

## శామీర్ పేట్ చెరువులో వ్యర్థాలను పట్టించుకోని అధికారులు.. వినాయక నిమజ్జన వ్యర్థాలను తొలగించని అధికారులు

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**

స్వయంగా సీఎం కెసిఆర్ దృష్టి సారించి శామీర్ పేట పెద్ద చెరువు అభివృద్ధికి సుమారుగా రూ. 25 కోట్లు మంజూరి చేశారు. ఆ నిధులతో ఓ వైపు టూరిజం శాఖ అధికారులు హంగులు తీర్చి దిద్దుతుంటే స్థానిక అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులో వ్యర్థాలు పేరుకపోవడంతో చెరువు పరిసరాలు కలుషితంగా మారాయి. గత నెలలో శామీర్ పేట పెద్ద చెరువులో వినాయక నిమజ్జనం పండగ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామాల నుంచి అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చాయి. నగరం నుంచి కూడా భారీ ఎత్తున పెద్ద విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. కాగా నిమజ్జనం అనంతరం చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగించుటలో అధికారులు విఫలమయ్యారు. చెరువులో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నపటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారు. చెరువులను కలుషితం కాకుండా చూసే బాధ్యత అధికారులపైన ఉన్నప్పటికీ అధికారులు ఉదాశీనంగా వ్యహరిస్తున్నారు. చెరువు పరిస్థితిని చూస్తే అధికారుల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. తూంకుంట మున్సిపాలిటీ అధికారులకు. మండల పరిషత్ అధికారులకు రెవిన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ వినాయక నిమజ్జన ఏర్పాట్లు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ ఆదేశాలను అధికారులు భేఖాతారు చేశారు. మాకేం సంబంధం అనే ధోరణిలో అధికారులు ప్రవర్తిస్తున్నారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ ను నిమజ్జన వేడుకలకు ఎంత ఖర్చు అయిందని విలేకరులు ప్రశ్నించగా ఎంతో అయింది లెండి ఎవరైనా ఇచ్చేదుందా సచ్చేదుందా అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఏదేమైనప్పటి చెరువు పరిసరాలను శుభ్రం చేయాల్సిన అధికారులు నిమజ్జన వేడుకల అనంతరం పట్టించుకోవడం లేదని పలువురు పర్యావరణ ప్రేమికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో ఉన్న వ్యర్థాలను తొలగించి చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేయాలనీ మండల ప్రజలు కోరుతున్నారు.





మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు

## అభివృద్ధి కి ఆకర్షితులై పార్టీలో చేరికలు

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**


రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం, పోతారం. గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు పలువురు మంత్రి మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి మల్లారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సర్పంచ్ హరిమోహన్ రెడ్డి,ఎ ఏమ్ సీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు చేర్చడమే లక్ష్యం

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కడప గడపకు చేర్చే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు అంతా సమిష్టిగా కలిసి ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుశాంత్ గౌడ్ తెలిపారు. ఆదివారం మూడు చింతలపల్లి మండలంలో వున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వైద్యనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కార్యకర్తలతో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ యువనాయకులు అంతా సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు మూడు చింతలపల్లి మండల అధ్యక్షులు బొమ్మల పల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై మరింత నమ్మకం పెరిగిందని ఈసారి మేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు మండల వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో యువ కార్యకర్తల పాత్ర కీలకమని అందుకు ప్రతి కార్యకర్తలు కూడా యువ కార్యకర్తలకు దన్నుగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ రామీ శశిధర్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఐటీ రంగంలో హైదరాబాద్ టాప్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబర్ 29**

ఐటీ రంగంలో హైదరాబాద్ దూసుకుపోతుంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తమ కంపెనీలు ఇక్కడ నెలకొల్పేందుకు ఆసక్తిని చూపిస్తున్నాయి. సిలికాన్ వ్యాలీ బెంగళూరుతో పోలిస్తే ఇక్కడ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వ సరళీకృత విధానాలు, ఆఫీస్ స్పేస్, అనుకూల వాతావరణం, మానవవనరుల లభ్యత, శాంతిభద్రతలు, రవాణా సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్న యాజమాన్యాలు దేశంలోనే మొదటి ప్రాధాన్యతగా హైదరాబాద్ నగరాన్ని ఎంచుకుంటున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఐటీ పెట్టుబడులను ఆకర్షిస్తుండడంతో యువతకు పెద్ద ఎత్తున సాఫ్ట్వేర్ ఉద్యోగాలు లభిస్తున్నాయి.

## ప్రతిరోజు భారీ సంఖ్యలో చేరికలు

### బండారి లక్ష్మారెడ్డికి బలంగా మారుతున్న ఏకగ్రీవ తీర్మానాలు

### ఎన్నికల క్షేత్రంలో కనిపించని కాంగ్రెస్ కార్యకర్తలు.. 5 వేల ఓట్లతో ఏకగ్రీవ తీర్మానాలు

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి టికెట్ వచ్చిన రోజు నుండి నిర్విరామంగా కష్టపడుతూ అత్యంత భారీ మెజారిటీతో గెలవాలనే సంకల్పంతో ఉప్పల్ నియోజకవర్గాన్ని చుట్టేస్తూ, ఇంటింటికి తిరుగుతూ ఆత్మీయంగా అందరినీ కలుస్తూ, ఓటర్ల మద్దతు పెంచుకుంటూ జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో తాజాగా మల్లాపూర్ డివిజన్, బ్రహ్మపురి కాలనీ అసోసియేషన్ వారు బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, తమ కాలనీలోని 5 వేల ఓటర్ల సంపూర్ణ మద్దతు తెలుపుతూ, బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలో బండారి లక్ష్మారెడ్డి గారికి ప్రచారంలో నియోజక ఓటర్ల నుండి విశేష స్పందన లభిస్తుంది. మహిళా ఓటర్లు బతుకమ్మ ఆటపాటలతో, మంగళ హారతులిస్తూ ఘనంగా స్వాగతిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరుతున్న కార్యకర్తల బలంతో, ఎన్నికల క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ కనపడకపోవడంతో, ఉప్పల్ నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండానే అంటూ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

## సొంత డబ్బులతో గ్రామాల అభివృద్ధి


### మేడ్చల్ పట్టణంలో 15వేల మందితో భారీ ర్యాలీ.. ఎంపీ రేవంత్ మేడ్చల్ ఏమి చేశాడో చెప్పాలి.. స్కామ్ లకు కేర్ ఆఫ్ కాంగ్రెస్

**జయభేరి, మేడ్చల్ :**




మేడ్చల్ నియోజకవర్గం లో ఎన్నికల సమయం దగ్గర పడటం తో అభ్యర్థులు ప్రచారం జోరు అందుకుంది. ఆదివారం బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీలో 15 వేల మందితో భారీ ర్యాలీతో పలు వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన ర్యాలీమార్కెట్ రోడ్డు, సంతోషి మాత గుడి, కిందిబస్తీ మీదుగా వివేకానంద విగ్రహం వరకు సాగింది. ఈ ర్యాలీలో మల్లారెడ్డికి ప్రజలు అడుగడుగునా మగల హారతులతో నిరాజనం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించలని కోరారు. బిఆర్ఎస్ అభివృద్ధి పనులే మమ్మల్ని గెలిపిస్తాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణాను అభివృద్ధి లో దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిదరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగయ్య యాదవ్ వజ్రేష్ యాదవ్ అని పేరు మార్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దొంగలు దొంగలు ఏకమై నన్ను ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఎవరు ఎన్ని చేసిన మల్లారెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, చైర్ పర్సన్ దీపికా నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు దాయనంద్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆదివారం మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో గుండ్లపోచంపల్లి, మైసమ్మగూడా, బసురేగడి,సూతరిగుడా లకు చెందిన వంద మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బులు పంచి, బెదిరింపులకు పాల్పడి గతంలో గెలిచారని కానీ ఈ సారి మల్లారెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. మంత్రి మల్లారెడ్డి, అతని బావమరిది గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మెన్ పదవుల్లో ఉండి అభివృద్ధి చేసిందేమి లేదన్నారు.తమ వ్యాపారాల కోసమే మేడ్చల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెడికల్ కాలేజ్లు ఏర్పాటు చేయలేదన్నారు. మల్లారెడ్డికి తన సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప ప్రజా సేవ చేయడంలో లేదని విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా మల్లారెడ్డి కబ్జాలు తప్ప అభివృద్ధి శూన్యం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి ప్రజలకు మేలు చేకూర్చుతామన్నారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాలను బయటికి తీస్తామని తనకు మేడ్చల్ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మలిపెద్ది సుధీర్ రెడ్డి, నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్,మున్సిపల్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్,మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్,నాయకులు రమణారెడ్డి, మహేశ్ గౌడ్, పోచయ్య, వరదారెడ్డి, కృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, నడికొప్పు నాగరాజు, రంజిత్, రాహుల్ యాదవ్,సాయిపేట మల్లేష్,గడిలా కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**జయభేరి, ఉప్పల్ :**

TDP పార్టీలో సుమారు 45 సంవత్సరాలు పనిచేసిన మాజీ కౌన్సిలర్ సువర్ణ కిష్టయ్య గౌడ్, వారి మద్దతుదారులు సుమారు వందమంది ఆదివారం బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాచారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. న్యూ రాఘవేంద్ర నగర్ కు చెందిన బిజెపి, కాంగ్రెస్ నుండి యువకులు హరీష్ గౌడ్, గణేష్ నాయక్ ల ఆధ్వర్యంలో సుమారు వందమంది యువకులను బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వెంకటేష్ గౌడ్, చందు గౌడ్, ఉపేందర్ గౌడ్, శివరాజ్ గౌడ్, నర్సింగ్ గౌడ్, మల్లేష్ యాదవ్, నవీన్, అరుణ్, వరుణ్, బుడ్డ, సాయి నవీన్, సాయి పటేల్, శివ గౌడ్, అనీష్ గౌడ్, బద్రి గౌడ్, నాని గౌడ్, మల్లేష్, రాజు, తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, రాగిడి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపే లక్ష్యంగా మెరుపు వేగంతో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి డా.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ లోని ప్రతీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ, ఆత్మీయంగా అందర్నీ కలుస్తూ, ఓటర్ల సంపూర్ణ మద్దతు కూడగట్టుకుంటూ, కార్యకర్తల్ని కలుపుకుపోతూ భారీగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డి కి ఓటర్లు బ్రహ్మరథం పడుతూ, శాలువాలతో సత్కరిస్తూ, మహిళా ఓటర్లు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలిపారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు చెప్పే మాయమాటలు నమ్మే పరిస్థితిలో తాము లేమని తేల్చి చెప్పారు. తెలంగాణ ప్రజలకు భరోసా ఇస్తున్న కేసీఆర్, బిఅర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గం నుండి బలమైన నాయకుడు బండారి లక్ష్మారెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని రెడ్డి, డివిజన్ ప్రసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, మనేమ్మ, మహిళా ప్రసిడెంట్ శిరీష రెడ్డి, రహీమ్, పలువురు డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 30న బిఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశం

**జయభేరి, మేడ్చల్ :**

ఈ నెల 30వ తేది సోమవారం ఉదయం మేడ్చల్ మండల బూత్ కమిటీల సమావేశం నిర్వహించడం జరుగుతుందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ తెలిపారు. ఈ సంధర్భంగా దయానంద్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ మండలం కండ్లకోయాలోని నిమ్మల గార్డెన్ లో నిర్వహించే మేడ్చల్ మండల బూత్ కమిటీల సమావేశానికి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఇటివల ఎర్పాటు చేసిన బూత్ కమిటీలతో పాటు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు, ఉద్యమ కారులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నానని తెలిపారు.



## బిఆర్ఎస్ లో చేరిన యువకులు

**జయభేరి, మేడ్చల్ :**

మండలంలోని రాజబొల్లారం గ్రామానికి చెందిన యువకులు ఆదివారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆద్వర్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, యువకులకు మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానందదవ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాజమల్లారెడ్డి,జగన్ రెడ్డి, నవీన్, రవినాయక్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై వైసీపీ ప్రభుత్వానిది కపట ప్రేమ

**జయభేరి, ఏలూరు, అక్టోబర్ 29**

బీసీలపై వైసీపీ ప్రభుత్వానిది కపట ప్రేమ అని మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. శనివారం నాడు ఏలూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...''జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లో పది శాతం కోత విధించారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీల ఓట్ల కోసం జగన్రెడ్డి మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారు. గత ప్రభుత్వం బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం 35 పథకాలను ప్రవేశపెడితే వాటిని రద్దు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిది. వైసీపీ పాలనలో జగన్ సామాజిక వర్గానికే పదవుల్లో పెద్దపీట వేశారు'' అని ఎంఏ షరీఫ్ మండిపడ్డారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలిగా మల్లీశ్వరి

**జయభేరి, జగిత్యాల, అక్టోబర్ 29**

భారతీయ జనతాపార్టీ జగిత్యాల పట్టణ ఉపద్యక్షురాలిగా బండపెల్లి మల్లీశ్వరిని నియమిస్తూ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనీల్ కుమార్ నియమక పత్రాన్ని అందజేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పట్టణ అద్యక్షులు అనీల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండ పెల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ అర్వింద్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి, పట్టణ అద్యక్షులు అనీల్ లకు మల్లీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి ఆముద రాజు, లింగంపేట రాజన్న, ఉపాధ్యక్షులు మల్లేశం, గాదాసు రాజేందర్, కోశాధికారి కొక్కిన సత్తన్న తోపాటు కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**జయభేరి, నల్గొండ, అక్టోబర్ 29**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం వద్ద పై ఓవర్ బ్రిడ్జి పైన శనివారం రోడ్డు ప్రమాదం హైదరాబాద్ విజయవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని వెనక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా బస్సులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది ఉంది.

## లారీ ఢీకొని దంపతుల దుర్మరణం

**జయభేరి, విశాఖపట్నం, అక్టోబర్ 29**

విశాఖ గాజువాక పరిధిలోని జాతీయరహదారి కూర్మన్నపాలెం వద్ద లారీ ఢీ కొని భార్య, భర్త దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. దువ్వాడ పోలీసులు ఘటనా స్టలికి చేరుకొని తెలిపిన వివరాల మేరకు. ద్విచక్ర వాహనం పై గాజువాక వైపు వెళ్తున్న భార్య, భర్త అదే దారిలో వెళ్తున్న ఆటో ను తప్పించే క్రమంలో కంటైనర్ లారీ బలంగా ఢీ కొనడంతో లారీ చక్రాలకింద పడి నుజ్జునుజ్జయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు అనుచరుడిపై హత్యాయత్నం

**జయభేరి, కడప, అక్టోబర్ 29**

కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుచరుడు బెనర్జీపై హత్యాయత్నం జరిగింది. నగర నడిబొడ్డున గాంధీ రోడ్డులోని మెడినోవా ఆసుపత్రి సర్కిల్ ప్రధాన రోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఈ దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎస్సై నర్సయ్యకు కూడా గాయాలయ్యాయి.ఇవాళ మధ్యాహ్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే అనుచరుడు బెనర్జీకి భరత్ వ్యక్తికి ఘర్షణ జరిగింది. ఈ వివాదం కాస్త కత్తిపోట్లకు దారితీసింది. బెనర్జీపై భరత్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘర్షణను అడ్డుకునే ప్రయత్నం చేసిన ఎస్ఐ నరసయ్యకు కూడా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన బెనర్జీని గాంధీ రోడ్డులోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. దాడి చేసిన భరత్ సంఘటన స్థలం నుంచి ద్విచక్ర వాహనంలో పరారైనట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను రద్దు చేస్తాం

**జయభేరి, కామారెడ్డి, అక్టోబర్ 29**

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను రద్దు చేస్తామని పురపాలకశాఖ మంత్రి హామీ ఇచ్చారు. కామారెడ్డి రైతుల జేఏసీ బృందం శనివారం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదనను రద్దు చేస్తామని.. గతంలోనే రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ శాఖ తెలిపిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ రద్దుకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు.ఈ విషయంపై డీటీసీపీ అధికారులతో మాట్లాడి.. ప్రస్తుతం అమలులో ఉన్న పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే నడుచుకోవాలని సూచించారు. అలాగే రైతు జేఏసీ నిరసన కార్యక్రమాల సందర్భంగా నమోదైన కేసులను సైతం సానుకూలంగా పరిశీలించి.. ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేసుల వివరాలను ఎస్పీతో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే ఈ అంశంపై డీజీపీ అంజనీకుమార్తోనూ మాట్లాడారు. అనంతరం మంత్రి కేటీఆర్కు రైతు జేఏసీ ధన్యవాదాలు తెలిపింది.

## మోసం చేయడానికే జగన్ బస్సు యాత్ర

**జయభేరి, విశాఖపట్నం, అక్టోబర్ 29**

మళ్ళీ మోసం చెయ్యడానికే జగన్ బస్సు యాత్ర అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైసిపి సామాజిక బస్సు యాత్రతో ప్రజల గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నారని,సామాజిక న్యాయం చేయని జగన్ ఎన్నికల కోసం పెత్తం దారు జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నారని అన్నారని,బీసీ , ఎస్టీ మైనార్టీలకు తొక్కిపెట్టి పెత్తందారులు పేదవానికి మధ్య అంటూ ముఖ్యమంత్రి ప్రకటన చేయటం సిగ్గుచేటని అన్నారు.120 పథకాలను రద్దు చేశారు.27 పథకాలను మళ్ళించారని, ఎస్సీ, బీసీలను అనేకమందిని ఇబ్బంది పెట్టి ప్రాణాలు బలి కొన్న వైసీపీ నేతలు ఇప్పుడు చేస్తున్న బస్సు యాత్ర సామాజిక న్యాయం సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు.

---

దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ దశలో పార్టీల పరస్పర విమర్శలు అనుచిత ఉచితాల మేనిఫెస్టోలు, పరస్పర రాజకీయ విమర్శలు ప్రతి విమర్శలు చూస్తుంటే "దేశమే ఓడిపోతే గెలిచేది ఎవరు? దేశమే గెలిస్తే ఓడేది ఎవరు?"అన్న భారత ప్రప్రథమ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ అన్న మాటలు గుర్తొస్తున్నాయి.

### దేశమే గెలిస్తే ఎవరు ఓడినట్లు? దేశమే ఓడితే ఎవరు గెలిచినట్లు?

# పార్టీల మేనిఫెస్టోల మతలబు ఏమిటి?

**జయభేరి, హైదరాబాద్ :**

దేశ శాశ్వత ప్రయోజనాలను పక్కనపెట్టి,ప్రజల ఉజ్వల భవిష్యత్తును తాకట్టుపెట్టి తాత్కాలిక ఎన్నికల ప్రయోజనాల కోసం దేశవ్యాప్తంగా అన్ని సాంప్రదాయ పార్టీలు అనుచిత ఉచితాల పేరు మీద ప్రజలు కట్టే పన్నుల డబ్బులను పందేరం చేస్తున్నాయి. అలాగే కార్పొరేట్ సంస్థల వ్యక్తుల కు కొమ్ము కాస్తూ రైట్ ఆఫ్ ల పేరు మీద లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పంచి పెడుతున్నాయి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎన్ని జిమ్మిక్కులు అయినా చేసి వ్యక్తిగతంగా తాము, అధికారం కోసం పార్టీలు గెలవాలని కోరుకుంటున్న సందర్భంగా నెహ్రూ మాటలు మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన సందర్భం వచ్చింది.

"గాంధీ పుట్టిన దేశం రఘురాముడు ఏలిన రాజ్యం ఇది సమతకు మమతకు సంకేతం" అన్న పాటను పాడుకున్న మనమే " "గాంధీ పుట్టిన దేశమా ఇది. నెహ్రూ కోరిన సంఘమా ఇది" అని ప్రశ్నించే పాటను కూడా పాడుకోవలసిన పరిస్థితులు పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. వ్యక్తి కంటే పార్టీ ముఖ్యమని పార్టీ కంటే దేశం ముఖ్యమనే విలువలను రోజురోజుకు కాల రాస్తూ విలువలకు వలువలు విప్పుతూ ఆట నియమాలు మార్చే సంగతి అటుంచి ఆటగాళ్లు మాత్రమే మారుతున్న ఎన్నికల సందర్భం ఇది. దేశవ్యాప్తంగా డెంగ్యూ,చికెన్ గునియా జ్వరాల వ్యాప్తి వేగంగా జరుగుతుంది.దాంతో పాటు అక్టోబర్ 5 నుండి నవంబర్ 19 వరకు మన దేశంలో జరిగే వన్డే ప్రపంచ కప్ సంబరాల జ్వరం ఒకవైపు కొనసాగుతుంది. మరోవైపు తెలంగాణ చత్తీస్ గడ్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ మిజోరం రాష్ట్రాల ఎన్నికలకు షెడ్యూలు వచ్చింది.నవంబర్ 30 నాటికి ఈ ఐదు రాష్ట్రాలలో విడతల వారీగా పూర్తవుతుంది. ఒకవైపు దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపితో సహా తెలంగాణలో ప్రాంతీయ పార్టీ అయిన భారత రాష్ట్ర సమితి తో సహా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థుల జాబితాలు వెల్లడించాయి. అలాగే మరోవైపు తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే విషయాలను వివరిస్తూ మేనిఫెస్టోలు విడుదల చేశాయ. దేశంలో పోలింగ్ జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల జ్వరం కరోనా వైరస్ కంటే వేగంగా పరిగెడుతుంది.

**ఒకరి కంటే ఒకరు...**

2024 జనవరి మొదటి రెండవ వారాలలోపే తెలంగాణ రాష్ట్రంతో పాటు చత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్,మిజోరం రాష్ట్రాల అసెంబ్లీల కాల ముగుస్తుంది. అందుకే ఈ సంవత్సరానికి ఈ రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్నాయని ముందే ఊహించిందే. ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రధాన రాజకీయ పక్షాలు ఇప్పటికే ఎన్నికల అస్త్ర శస్త్రాలను పదును పెట్టుకుంటూ సిద్ధం చేసుకుంటున్నాయి.మేమేమి తక్కువ తినలేదని దేశంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి కూడా ఆయా రాష్ట్రాలలో తమ రాజకీయ కాలాపాలను ముమ్మరం చేశాయి. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన పార్టీ ప్రచారంలో తల మునుకలై ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఆయన వరస పర్యటనలు చేస్తున్నారు. తెలంగాణ విషయానికి వస్తే జాతీయ పార్టీల ప్రధాన నాయకుల వరస వలస పర్యటనలు జరుగుతూనే ఉన్నాయి.అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో వరస ఎన్నికల సభలలో ప్రసంగిస్తున్నారు. అలాగే మరొక జాతీయ పార్టీ కాంగ్రెస్ ఏకంగా హైదరాబాద్ వేదికగా సిడబ్ల్యూసి సమావేశమే నిర్వహించింది.అంతేకాకుండా అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి చేసింది. ఉచిత హామీల తాయిలాలు గుప్పించే మేనిఫెస్టో ప్రకటనలో అన్ని పార్టీల కంటే కాంగ్రెస్ పార్టీ ముందుంది. మూడు పువ్వులు ఆరు కాయల సామెతను గుర్తు చేస్తూ 6 గ్యారంటీలు 12 హామీలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇప్పటికే తన మేనిఫెస్టోను ప్రకటించింది. ఆ గ్యారెంటీలకు తమ పార్టీ అధిష్టాన వర్గం మద్దతు ఉందని చెప్పడానికి తెలంగాణ ఇచ్చిన దేవతగా వర్ణిస్తున్న సోనియాగాంధీ ఆమె కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీని తెలంగాణ రాష్ట్రానికి తీసుకువచ్చి వారి ద్వారా ఆ గ్యారెంటీ హామీలను బహిరంగ సభలో ప్రకటింప చేసింది. వాటిని కొనసాగిస్తూనే మళ్లీ రెండో విడత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రామప్ప దేవాలయం లో పూజలు నిర్వహించి అక్కడి నుండే బస్సు యాత్రను ప్రారంభించి ములుగు, పెద్దపల్లి ,కరీంనగర్ బహిరంగ సభలలో మాట్లాడారు. కాంగ్రెస్ ఇస్తున్న ఈ గ్యారెంటీలు, హామీలన్నీ తాము ఇప్పటికీ అమలు చేస్తున్న పథకాలకు కొనసాగింపు మాత్రమే తప్ప మరొకటి కాదని బిఆర్ఎస్ పార్టీ వాదిస్తుంది. ఒక్క కొత్త పథకం కూడా కాంగ్రెస్ ప్రకటించలేదని రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ విమర్శిస్తుంది.

**నేనే గ్యారెంటీ అంటున్న మోడీ!!!**

ఒక్కరోజు తేడాలోనే అక్టోబర్ 1,3 వ తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో వరస పర్యటనలు చేసిన నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీ పార్టీగా మాత్రమే గ్యారెంటీ ఇచ్చింది కానీ తెలంగాణ సమాజానికి "నేనే గ్యారెంటీ" అని తనకు తానే కితాబు ఇచ్చుకొని గతంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసిన డీకే బారువా "ఇందిరాయే ఇండియాఇండియాయే ఇందిరా" అనే మాటలను గుర్తు చేశారు. అలాగే తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన ఇంకా నోటిఫికేషన్ విడుదల కావడానికి సమయం ఉన్నందున ఈ లోపే మరొక రౌండ్ వేయడానికి అమిత్ షా నరేంద్ర మోడీ తో సహా స్మృతి ఇరానీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి శర్మ తదితరులను ప్రచారానికి దించింది. టిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపిలలో మొదట అభ్యర్థులను ఎన్నికల షెడ్యూల్ రాకముందే ప్రకటించి బిఆర్ఎస్ ఎన్నికల సమర శంఖాన్ని పూరించింది. ఆ తర్వాత కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రకటిస్తే తర్వాతి చర్యగా అక్టోబర్ 15 స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సెంటిమెంటు పరంగా వర్క్ అవుట్ అయిన పూర్వపు కరీంనగర్ జిల్లా ప్రస్తుత సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నుండి తన పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. ఆ తర్వాత మూడు రోజుల్లో అక్టోబర్ 16,17 ,18 తేదీలలో జనగామ ప్రజా ఆశీర్వాద సభల పేరిట వరస సభలతో కెసిఆర్ తనదైన రీతిలో ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగించారు. కెసిఆర్ రెండవ విడత ఎన్నికల ప్రచార సభలు 26 అక్టోబర్ నుంచి మొదలై నవంబర్ 9 వరకు 45 జిల్లాలలో ఇప్పటివరకు పూర్తయ్యాయి.

**ఎన్నికలప్పుడే ఓడ మల్లయ్యలా?**

గత తొమ్మిదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీల ఊసే తలవని ప్రధానమంత్రి మోడీ కృష్ణా జలాల వివాదం పరిష్కారానికి ఇప్పటికే అమలులో ఉన్న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కి అప్పజెప్పడం మొదలుకొని పసుపు బోర్డు ఏర్పాటు,గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, దేశవ్యాప్తంగా ఉజ్వల గ్యాస్ వినియోగదారులకు మొన్నటి నుండే అమలవుతున్న 200 రూపాయల సబ్సిడీ కి తోడుగా కొత్తగా మరొక 100 రూపాయల సబ్సిడీ అదనంగా పెంచారు. "రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా" అన్నట్లు ప్రధానమంత్రి ప్రకటన తర్వాతే యూనియన్ క్యాబినెట్ వీటిని ఆమోదించింది. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే మొన్నటికి మొన్న కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీలకు తోడు మరొక హామీని జతపరిచి తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు 14 పథకాలను ప్రకటించింది. ఇందులో ప్రధానంగా గ్యాస్ బండ సబ్సిడీని బిజెపి 300 కు పరిమితం చేస్తే గృహ వినియోగదారులందరికీ కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తే ఐదువందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది దానికి తోడు ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇస్తామని కూడా వారు చెప్పారు. దానికి తోడు రాష్ట్రంలోని 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి నెల 2500 జీవన భృతిని కూడా ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.ఇక టిఆర్ఎస్ కాంగ్రెస్ మా పథకాలనే నకలు కొట్టింది అని విమర్శిస్తూనే తెల్ల కార్డు కలిగిన కుటుంబాలలో ఉన్న మహిళలకు నెలకు 3000 రూపాయలు పెన్షన్ ఇస్తామని ప్రకటించింది అలాగే రాష్ట్రంలో ఉన్న 93 లక్షల తెల్లకార్డుదారులకు అందరికీ ఐదు లక్షల ఉచిత భీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని ప్రకటించింది. అలాగే గ్యాస్ బండ 400 రూపాయలకు అందిస్తామని బిఆర్ఎస్ ప్రకటించింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ తమ పథకాలను కాపీ కొట్టిందని విమర్శిస్తుంటే టిఆర్ఎస్ కొనసాగింపును మాత్రమే కాంగ్రెస్ తీసుకుంటుందని ప్రతి విమర్శ చేస్తుంది.

**కార్పొరేట్లకు రైట్ ఆఫ్ లు సబబేనా?**

**పేదలకు ఉచితాలు వద్దా?**

ఈ ఉచిత హామీలను వ్యతిరేకించే వాదనకు వ్యతిరేకంగా దేశంలో మరొక వాదన వినిపిస్తుంది. కార్పొరేట్ సంస్థలకి పలుకుబడి ఉన్న వ్యాపారులకి లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేస్తూ వాటిని రైట్ ఆఫ్ గా పేర్కొంటూ ప్రజల సొమ్మును పెద్దలకు పందేరం చేస్తున్న ప్రభుత్వాల సంగతి ఏమిటని వీరు ప్రశ్నిస్తున్నారు. ఈ వాదన కూడా నిజమే ఎందుకంటే భూములతో పాటు ఇతర ఉత్పత్తి వనరులు,సంపద అంతా ఒకవైపు కేంద్రీకృతం అవుతున్న సమాజంలో పేద ప్రజల జీవన భద్రతకు అవసరమైన చర్యలు ఆయా ప్రభుత్వాలు చేపట్టాల్సిందే. కానీ అవి శృతి నుంచి రాగానే పడ్డప్పుడు మాత్రమే కష్టాలు వస్తాయి.

**తమిళనాడు రాష్ట్రాన్ని తలదన్నిన బి.ఎస్.పి హామీలు**

ఇక తెలంగాణ రాష్ట్రంలో మరొక జాతీయ పార్టీ భారతీయ సమాజ్ వాది పార్టీ (బి ఎస్ పి.) రాష్ట్ర నాయకుడు గతంలో పోలీసు అధికారిగా పనిచేసే విద్యా శాఖలో కూడా గురుకుల విద్యాలయాల స్థాపనలో వాటిని నడిపించడంలో మంచి పేరు తెచ్చుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా సాంప్రదాయ పార్టీల (సారా) వలలో చిక్కుకుపోయారు. ఇటీవల వారు ప్రకటించిన బిఎస్పీ మేనిఫెస్టో చూస్తే వారు కూడా అనుచిత ఉచితాలను ఎన్నింటినో సాంప్రదాయ రాజకీయ పక్షాల కంటే ఎక్కువే ఇచ్చేటట్టు కనిపించింది. అందులో ప్రధానంగా మహిళలకు వాషింగ్ మిషన్లు, లాప్ టాప్ లు, మిక్సీలు, గ్రైండర్లు ఇస్తామని హామీలు కూడా గుప్పించారు. ఈ హామీలు చూస్తే తమిళనాడు రాజకీయాలు గుర్తుకొస్తున్నాయి. మిక్సీలు గ్రైండర్లు వాషింగ్ మిషన్లు టీవీలు ల్యాప్టాప్ లు సైకిళ్ళు,మోపెడ్లు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా రాజకీయ ఎన్నికల మేనిఫెస్టో హామీలుగా చేరిపోయాయి.

**ఉద్యోగుల పాత పెన్షన్ విధానం.. ప్రమాదకరం**

ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు సంబంధించిన పాత పెన్షన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా రాష్ట్రాల్లో రద్దుపరిచింది. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని గత 20 ఏళ్లుగా కొనసాగిస్తుంది. ఆయా రాష్ట్రాలు దీనికి ఒప్పుకొని ఈ పెన్షన్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. కానీ ప్రస్తుతం ఉద్యోగుల వత్తిడికి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మళ్ళీ ఓల్డ్ పెన్షన్ స్కీంకు మళ్ళీ మల్లుతున్నారు. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు ఈ విషయంలో కొంత ఆచరణాత్మక ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల వత్తిడికి లొంగకుండా కఠిన వైఖరిని అనుసరిస్తున్నారు. కానీ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి అటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు చూస్తే మిగతా రాష్ట్రాల లాగానే వీరు కూడా మరి ఓల్డ్ పెన్షన్ స్కీంకు మళ్లీ తీసుకు వస్తామని ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.దానివల్ల రాష్ట్ర ఆర్థిక స్థితి మరింత అద్వానంగా మారుతుంది. ఉద్యోగుల ఓట్ల కోసం ఈ పని చేస్తే రాష్ట్రాలలో ఉన్న పేద ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టడమే అవుతుంది. అందుకే ఈ విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఆచితూచి ఆలోచించి అడుగు వేయడం మంచిది. లేకపోతే "అయ్యగారి సంపాదన అమ్మగారి పసుపు కుంకుమలకే సరిపోతుంది" అనే పాత సామెత నిజమవుతుంది.

**పిల్లి మెడకు ఎవరు గంట కట్టాలి?**

అనుచిత ఉచితాలను వ్యతిరేకించే "పిల్లి మెడకు" ఎవరు గంట కట్టాలి. అనుచిత ఉచితాల విషవలయంలో అన్ని పార్టీలు చిక్కుకుపోయాయి. ప్రస్తుతం అమలు జరుగుతున్న అనుచిత ఉచితాలు రద్దు చేసే సాహసం ఏ ఒక్క పార్టీ చేసే అవకాశం లేదు. పాత పథకాలను కొనసాగిస్తూనే వాటికి మరింత ఆర్థిక సహాయం పెంచుతూనే కొత్త పథకాలకు కూడా రూపకల్పన చేస్తున్నారు.

**ఆపద్ధర్మ పథకాలు ఎన్నికలలో గెలిపిస్తాయా?**

ఒకసారి దేశ ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే ఎన్నికల ఆపద్ ధర్మ పథకాలు చాలాసార్లు వర్క్ అవుట్ కాలేదు. 1982లో ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి మొట్టమొదట రెండు రూపాయలకు కిలో బియ్యం అనే ఎన్నికల హామీని ప్రకటించారు. దాన్ని ఓడించడానికి అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఒక్క రూపాయి కిలోబియ్యం ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పేదలందరికీ అందించారు. ఒక రూపాయి హామీని పక్కనపెట్టి రెండు రూపాయలకు కిలో బియ్యం హామీనే ప్రజలు ఆదరించి ఎన్టి రామారావును ఆ ఎన్నికలలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలిపించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఆపధర్మ హామీలు ప్రజలు నమ్ముతారా నమ్మరా అనే రెండు ఉదాహరణలు ప్రస్తావించుకుందాము. మొదటిది 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించింది కానీ తాము మాత్రం 1 లక్ష రూపాయల రుణమాఫీ మాత్రమే చేయగలుగుతామని ఆనాటి అధికార పార్టీ టిఆర్ఎస్ ప్రకటించింది. ఒక లక్ష కంటే రెండు లక్షలు ఎక్కువైనా సరే ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఒక లక్ష రూపాయల రుణ మాఫీని నమ్మి మళ్ళీ టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారు. అలాగే విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం నాయకుడు చంద్రబాబు నాయుడు పసుపు కుంకుమ అనే పథకాన్ని 2019 అసెంబ్లీ ఎన్నికల కన్నా ఆరు నెలల ముందే ప్రవేశపెట్టి అమలు చేశారు. కానీ నవరత్నాలు అనే హామీలతో ముందుకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు గెలిపించారు. ఇలాంటి ఉదాహరణలు మన రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. ఉచిత హామీల మీదనే రాజకీయాలు నడుస్తాయా లేక వారి ప్రభుత్వం పనితీరు నిజాయితీ ఈ విషయాలు పరిగణలోకి వస్తాయా అన్న విషయాలను రాజకీయ పార్టీలు గమనించాలి. ఎన్నికల్లో ప్రజల నిర్ణయం ఎలా ఉంటుందో ఈ నిజాన్ని తెలుసుకుంటే రాజకీయ పార్టీలు ప్రజలకు ఇస్తున్నవి "వరాలా? శాపాలా? అనే విషయం అర్థం అవుతుంది.

**ఏది ఉచితం ఏది అనుచితం**

అవసరమైన సంక్షేమ పథకాలు ఎవరూ వద్దనరు. మెరుగైన సమాజం కోసం సంక్షేమం, అభివృద్ధి రెండు కూడా బండి చక్రాల్లాగా కొనసాగాల్సిందే. అనవసర అనుచిత ఉచితాలు వ్యతిరేకించాల్సిందే.ఓటు బ్యాంకు రాజకీయాల విషవలయంలో అన్ని అధికార, విపక్ష రాజకీయ పక్షాలు చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. వీటిని నిజాయితీగా వ్యతిరేకిస్తే తమకు ఓట్లు పడవనే భయంతో ఒకరిని మించి మరొకరు ప్రజలు అడగని హామీలు కూడా ఇస్తున్నారు. ప్రజలకు ఏది అవసరమో ఏది అనవసరమో కనీస విచక్షణా జ్ఞానంతో ఆలోచించే పరిస్థితి కూడా వీరికి ఉండడం లేదు. అందుకే ఏ పార్టీ కూడా మిగతా పార్టీలకు భిన్నంగా వ్యవహరించడం లేదు. తాము ఒకటంటే మరొకరు రెండు అంటున్నారు. పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు ఈ అనుచిత ఉచిత హామీలు తడిసి మోపెడై రాష్ట్రాల ప్రగతి కుంటుపడుతుంది. దీంతో దేశ ప్రగతి కూడా కునారిల్లుతుంది.

**ఇచ్చిన హామీలు అమలయ్యేనా?**

ప్రస్తుతం కాంగ్రెస్ డిఆర్ఎస్ తోపాటు రేపు బిజెపి ప్రకటించబోయే ప్రజలకు ఇచ్చే ఉచిత హామీల సంగతిని ఒకసారి పరిశీలిస్తే ఇవి అమలు అయ్యేవేనా అని అనిపిస్తుంది. ఇప్పటివరకైతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలకు ప్రతి సంవత్సరం సుమారు 70,000 కోట్ల రూపాయల ఆర్థిక వనరులు అవసరమవుతాయి. టిఆర్ఎస్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలకు ఇస్తున్న అమలు చేస్తున్న హామీల కంటే పెంచిన కొనసాగింపుకు కొత్త హామీల అమలుకు మరొక 30 వేల కోట్ల రూపాయలు అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వం పై పడుతుంది. ఇక బిజెపి హామీల సంగతి తెలిస్తే ఇంకా ఎంత భారం పడుతుంది అనేది సరైన అంచనాకు రావచ్చు.

ప్రజాస్వామ్య విలువలతో, అంతర్గత ప్రజాస్వామ్యంతో, ఉమ్మడి రాజకీయ నాయకత్వంతో నడవాల్సిన రాజకీయ పార్టీలు ఏక వ్యక్తి పాలనలో మగ్గిపోతున్నాయి. ఇక ప్రాంతీయ పార్టీలు అన్ని ప్రైవేట్ ఆస్తులుగా మారిపోయాయి.పార్టీ అంటే తామే,తామంటే పార్టీయే అనే విధంగా ప్రాంతీయ పార్టీల వ్యవస్థాపకులు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేపటి ఎన్నికలలో అనుచిత ఉచితాల ఎన్నికల తాయిలాల వరద వెల్లువలా పారనుంది. కేంద్రంలో అధికారంలో బిజెపి పార్టీ తాను మాత్రం మిగతా పార్టీల కంటే తగ్గేదేలే అంటూ ఎన్నికల వాగ్దానాల హామీల మూటను విప్పనుంది. ఈ దశలో రాష్ట్రాల ఖజానాతో ఆర్థిక వెసులుబాటు, సాధ్యాసాధ్యాలతో నిమిత్తం లేకుండా ఒకరి కంటే ఒకరు అన్ని వర్గాల ప్రజలకు అనుచిత ఉచిత హామీలు ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చాయి. ఇంకా ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది కొత్త హామీలు ఇవ్వనున్నాయి. రాష్ట్రాలలో అభివృద్ధి, మౌలిక వసతులు ఏర్పాటు విద్య,ఆరోగ్య సేవల మెరుగుదల, యువతకు ఉపాధి, వ్యవసాయాన్ని లాభసాటి చేయడం, అసంఘటిత రంగ కార్మికులకు ఉపాధి కల్పించడం, రోడ్లు,వీధి దీపాలు,మురుగు కాలువలు నిర్మించడం, సాగు, తాగునీటి సౌకర్యం కల్పించడం, నివాసయోగ్యమైన గ్రామాలు, పట్టణాలను తీర్చిదిద్దడం ఇలాంటి అవసరమైన పనులను పక్కనపెట్టి "ఫక్తు"నగదు బదిలీ స్కీములను ప్రవేశపెట్టి ఆలోచనలతో అన్ని సాంప్రదాయ రాజకీయ పక్షాలు ఒకరిని మించి మరొకరు పోటీలు పడుతున్నాయి.



**...బండారు రామ్మోహనరావు**

సీనియర్ రాజకీయ విశ్లేషకులు,
ప్రముఖ న్యాయవాది. 98660 74027


# విధుల్లో నోడల్ అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఈ విషయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, పోలీసులు, ఎక్సైజ్, ఇన్క కం టాక్స్, జీఎస్టీ, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని, పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని, ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ అయినా నగదు, బంగారం, ఇతరతర వస్తువులు స్వాధీనం చేసుకున్నప్పుడు సరి అయినా పత్రలతో రికార్డ్ లో నమోదు చేయాలి తెలిపినారు. టీం లు నిబద్ధతతో కలసి పనిచేస్తూ రోజు వారీ నివేదికలను అందించాలని ఆయన ఆదేశించారు.జిల్లాలో అక్రమ మద్యం, నగదు పై గట్టి నిఘా ఉంచాలని, పట్టుకున్న నగదు జమకు సత్వరమే అకౌంట్ ఏర్పాటు ఆదేశించారు. చెక్ పోస్ట్ లలో నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని నగదు దొరికితే ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కమిటీ కి అన్ని ఆధారాలతో సమర్పించాలని సూచించారు. సరి అయినా ఆధారాలు సమర్పించిన వారి నగదు ను నిబంధన ల ప్రకారం విడుదల చేయాలి అని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై ఉన్నత స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని, అధికారులు ఎన్నికల విధులలో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని తెలిపారు.ఫిర్యాదులపై నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు స్పందించే విధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా శాఖల అధికారులు ఇతర శాఖల వారితో సమన్వయంతో తమ విధులను నిర్వర్తించాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, వాహనాల తనిఖీలు, ఇతర తనిఖీల్లో పట్టుబడిన నగదు, బంగారం, మద్యం సీజ్ చేసే సమయంలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సమావేశంలో అధికారులకు వివరించారు. జిల్లాలోని నోడల్ అధికారులు ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిందిగా ఆకాంక్షించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో పాటు నోడల్ అధికారి రమణమూర్తి, జిల్లా కోఆపరేటివ్ అధికారి (డీసీవో) శ్రీనివాసమూర్తి, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, ఇండస్ట్రీస్ జి ఎం, రవీందర్ నోడల్ అధికారులు, పోలీసు, ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మేడిగడ్డపై కేంద్రం సీరియస్

**హైదరాబాద్, అక్టోబరు 29**

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీలో 20వ పిల్లర్ కుంగిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర కీలక ఆదేశాలు జారీ చేసింది. దీనిపై తాము కోరిన సమాచారం వెంటనే ఇవ్వాలని జాతీయ డ్యామ్ భద్రత అథారిటీ ఆల్టిమేటం ఇచ్చింది. ఆదివారంలోగా వివరాలు ఇవ్వాలని ఆదేశిస్తూ ఓ లేఖ రాసింది. ఈ నెల 23 నుంచి 26 వరకూ కేంద్ర కమిటీ వంతెనను సందర్శించింది. ఈ సమయంలో ఆ బృందం నిపుణులు అడిగిన సమాచారాన్ని ప్రభుత్వం కొంత మేర ఇవ్వగా, కమిటీ తిరిగి వెళ్లే ముందే వారు అడిగిన వివరాలు ఇవ్వకపోవడంతో మరోసారి లేఖ రాసింది. మొత్తం 20 అంశాలతో కూడిన సమాచారం ఇవ్వాలని సూచించింది.మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గల కారణాలు పరిశీలించేందుకు కేంద్ర కమిటీ ప్రాజెక్టును సందర్శించింది. ఆ సమయంలో బృంద సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర అధికారులు కొంత సమాచారం ఇచ్చారు. అయితే, మొత్తం 20 అంశాల సమాచారాన్ని కోరగా, ప్రభుత్వం 3 అంశాల వివరాలు మాత్రమే ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మరోసారి పూర్తి సమాచారం కోరుతూ లేఖ రాశారు. ఆదివారంలోగా అడిగిన సమాచారం ఇవ్వాలని ఆల్టిమేటం జారీ చేశారు. ఒకవేళ, సమాచారం ఇవ్వకుంటే ప్రాజెక్టుకు సంబంధించిన ఈ డాక్యుమెంట్లను లేనట్లుగా భావిస్తామని, ఆ మేరకు తదుపరి చర్యలుంటాయని వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ ఫిల్లర్ల కుంగుబాటు తర్వాత బ్యారేజీని పరిశీలించిన డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆధ్వర్యంలోని కేంద్ర బృందం వారంలోగా సమగ్ర నివేదిక ఇవ్వనుందని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రకటించింది. ఈ బృందం ప్రాథమిక నివేదికలో పూర్తి వివరాలు లేవని, రాష్ట్ర ప్రభుత్వ వివరణ అనంతరం పూర్తి నివేదిక సిద్ధమయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు, బ్యారేజీలో 20వ పిల్లర్ కుంగుబాటు నేపథ్యంలో దానికి సమీపంలోని అయిదారు పిల్లర్స్ కు స్వల్పంగా పగుళ్లు ఏర్పడినట్లు నీటి పారుదల శాఖ అంచనా వేస్తోంది. పిల్లర్ కుంగుబాటు అనంతరం పరిస్థితులపై నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొదట బ్యారేజీ ఎగువన కాఫర్ డ్యాం నిర్మాణం, నీటిని తోడిపోయడం, పునాది వరకూ పరిశీలన, బ్యారేజీలో ఎగువ, దిగువ కటాఫ్ వాల్స్ పరిస్థితిపై అధ్యయనం చేయనున్నారు. అనంతరం నిపుణులను సంప్రదించి నిర్మాణ సంస్థతో పునరుద్ధరణ పనులు చేయించనున్నారు. ఇప్పటికే దీనిపై ఓ షెడ్యూల్ రూపొందించినట్లు తెలుస్తోంది.కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగంగా ఎత్తిపోతల్లోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ మహాదేవపూర్ మండలం అంబటిపల్లి వద్ద ఈ నెల 21న కుంగింది. భారీ శబ్దంతో బీ బ్లాకులోని 18, 19, 20, 21 ఫిల్లర్ల మధ్య ఉన్న వంతెన ఓ అడుగు మేర కుంగిపోయింది. బ్యారేజీ 20 ఫిల్లర్ కుంగడంతోనే వంతెన కుంగినట్లు నిపుణులు పేర్కొంటున్నారు. బ్యారేజీ పొడవు 1.6 కి.మీ ఉండగా, సంఘటన జరిగిన ప్రదేశం మహారాష్ట్ర వైపు నుంచి 356 మీటర్ల సమీపంలో ఉంది. బ్యారేజీ అకస్మాత్తుగా కుంగడంతో మహారాష్ట్ర, తెలంగాణ మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. కాగా, ఈ ఘటనను కేంద్ర జలశక్తి శాఖ తీవ్రంగా పరిగణించింది. దీనిపై విచారణకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది.

# కుత్బుల్లాపూర్ డీఆర్సీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**

అల్వాల్ లోని లయోలా కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్రూమ్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలకు అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని ఈ విషయంలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించ రాదని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఆదివారం జిల్లాలోని కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గానికి (045)సంబంధించి అల్వాల్లోని లయోలా కళాశాలలో ఉన్న పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్లను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడే జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ డీఆర్సీ కేంద్రంలో పార్కింగ్, పోస్టల్ బ్యాలెట్ శిక్షణ, భోజన వసతులు తదితర వివరాలను డీఆర్సీ కేంద్రంలో ఉన్న వసతుల వివరాలను రిటర్నింగ్ అధికారి సైదులును అడిగి తెలుసుకొన్నారు. ఈ విషయాలపై రిటర్నింగ్ అధికారి సైదులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ కు చేపడుతున్న ఆయా విషయాలపై వివరించారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో నామినేషన్లు, కాల్సెంటర్, సువిధ యాప్ లను గౌతమ్ స్వయంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఆర్వో, ఏఆర్వోలతో ఫారం - 6,7,8 ,, పోస్టల్ బ్యాలెట్ 12(డీ)కి డిస్పోజల్కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 6,69 లక్షల మంది ఓటర్లు ఉన్నారని 582 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని 41 రూట్స్లలో దుండిగల్, కొంపల్లి, నిజాంపేట, బాచుపల్లి, గాజుల రామారం, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో తొమ్మిది మంది ఏఆర్వోలు తమ విధులను నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, అధికారుల సమన్వయంతో పార్కింగ్, ర్యాంప్, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం ఉండేలా చూడాలనిసూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఎన్నికలకు సంబందించి నియమ నిబంధనలపై బాలానగర్ ఏసీపీ ఉమాకాంత్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వెంట రిటర్నింగ్ అధికారి పులి సైదులు, ఈఆర్వోలు, ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్29 :**

ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్. ప్రజలకు ఓటు వజ్రాయుధమని ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఈ విషయంలో ఈనెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శాసనసభ ఎన్నికలకు సంబంధించి మరో నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఓటరుగా 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హులేనని



రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31వ తేదీలోగా నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అలాగే ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు ప్రారంభమైనట్లయితే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదని, వచ్చే నెల మొదటి వారంలో అభ్యర్థుల నామినేషన్లు మొదలవుతుండటంతో ఈ నెల 31వ తేదీ వరకు నూతన ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునేందుకు చివరి తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగరీత్యా పుట్టిన ఊరుకు దూరంగా ఉంటున్న వ్యక్తులు ఆన్లైన్ విధానంలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చని...కేంద్ర ఎన్నికల సంఘ వెబ్ సైట్ www.nvsp.in. voters.eci.gov.in...,. www..ceotelangana.nic.in అందుబాటులో ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ఉచిత డయల్ నంబర్ 1950కు ఫోన్ చేసినా సమాచారం అందచేస్తారని ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో ఏమైనా తప్పులు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా ప్రాధాన్యత ఉందని... అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని గౌతమ్ కోరారు.

# పాలస్తీనా వ్యవహారంలో భారత్ తడబడటు

**జయభేరి, న్యూఢిల్లీ, అక్టోబరు 29**

నేషనల్ కాంగ్రెస్ పార్టీ (NCP) ప్రెసిడెంట్ శరద్ పవార్ ఇజ్రాయేల్ హమాస్ యుద్ధంపై స్పందించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా కన్ఫ్యూజన్ స్టేట్లోనే ఉందని విమర్శించారు. పాలస్తీనా వ్యవహారంలో ఏ వైపు నిలబడాలో తేల్చుకోలేకపోతోందని అన్నారు. చరిత్రను గమనిస్తే భారత్ ఎప్పుడూ పాలస్తీనాకే మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఇజ్రాయేల్కి ఎప్పుడూ అండగా ఉండలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఒక్కొక్కరూ ఒక్కో విధంగా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయేల్కి మద్దతునిచ్చారని, కానీ విదేశాంగ శాఖ మంత్రి అందుకు భిన్నమైన ప్రకటన చేసిందని అన్నారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయేల్పై హమాస్ దాడులు మొదలయ్యాయి. అక్టోబర్ 8న ప్రధాని నరేంద్ర మోదీ దీనిపై స్పందించారు. ఇది చాలా దిగ్భ్రాంతి కలిగించిందని ప్రకటించారు. ఇజ్రాయేల్కి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అక్టోబర్ 10వ తేదీన ఇజ్రాయేల్ ప్రధాని నెతన్యాహుతో ప్రధాని మోదీ మాట్లాడారు. రెండ్రోజుల తరవాత అక్టోబర్ 12న విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందం బగ్చీ స్పందించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఇజ్రాయేల్, హమాస్ యుద్ధంపై తీర్మానం ప్రవేశపెట్టి ఓటింగ్ నిర్వహించారు. అయితే..ఈ ఓటింగ్కి భారత్ దూరంగా ఉంది. దీనిపైనే శరద్ పవార్ని ప్రశ్నించగా...ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడే కాదు. యుద్ధం మొదలైనప్పుడే శరద్ పవార్ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు. ఇజ్రాయేల్కి మద్దతునివ్వడాన్ని తప్పుబట్టారు. గత ప్రధాన మంత్రులను గుర్తు చేసుకున్న శరద్ పవార్...మొదటి నుంచి భారత ప్రధానులందరూ పాలస్తీనాకే మద్దతునిచ్చారని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యల్ని పలువురు బీజేపీ మంత్రులు ఖండించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఇజ్రాయేల్, హమాస్ యుద్ధంపై కీలక చర్చ జరిగింది. ఇప్పటికిప్పుడు ఉద్రిక్త పరిస్థితుల్ని తగ్గించడంతో పాటు దాడులు ఆపేయాలని తీర్మానం ప్రవేశపెట్టారు. గాజా సరిహద్దు ప్రాంతంలోని ప్రజలకు మానవతా సాయం అందించేందుకు సహకరించాలనీ పిలుపునిచ్చారు. దీనిపై ఓటింగ్ కూడా నిర్వహించారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయేల్పై దాడులకు దిగారు. అప్పటి నుంచి యుద్ధం కొనసాగుతూనే ఉంది. గాజానే టార్గెట్గా చేసుకుని ఇజ్రాయేల్ భీకర దాడులు చేస్తోంది. ఈ దాడుల్లో వేలాది మంది పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. UNGA లోని 193 సభ్య దేశాలు నిర్వహించాయి.



# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్

**జయభేరి, మేడిపల్లి :**



మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బల్లెపు చంద్రశేఖర్ (చందు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బండి గార్డెన్ లో ఏర్పాటు చేసిన పీఎంసీ మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా బల్లెపు చంద్రశేఖర్ (చందు), ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల సంజీవలను రాష్ట్ర మున్నూరుకాపు నాయకుడు గుజ్జ రమేష్ సమక్షంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పర్వతాపూర్, పీర్జాదిగూడ ప్రాంతంలో ఉన్న మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దు

**జయభేరి, నిజామాబాద్, అక్టోబరు 29**

కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ను తక్షణమే రద్దు చేస్తున్నట్లుగా మంత్రి కేటీఆర్ ప్రకటించారు. రైతు జేఏసీ బృందం శనివారం ప్రగతి భవన్లో మంత్రి కేటీఆర్తో సమావేశం అయింది. మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనను వెంటనే రద్దు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికే రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మాస్టర్ ప్లాన్ని రద్దు చేస్తున్నట్లు గతంలోనే మున్సిపల్ శాఖ ప్రకటించిందన్నారు. మరోసారి డీటీసీపీ అధికారులతో మాట్లాడిన కేటీఆర్.. ప్రస్తుతం అమలులో ఉన్న పాత మాస్టర్ ప్లాన్ ప్రకారమే నడుచుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ రద్దుకు సంబంధించి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. జేఏసీ నిరసన కార్యక్రమాల సందర్భంగా నమోదైన కేసులను కూడా సానుకూలంగా పరిశీలించి ఎత్తేసే చర్యలు తీసుకుంటామని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక జిల్లా ఎస్పీ నుంచి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర డీజీపీతో మాట్లాడారు.ఈ ఏడాది జనవరిలో కామారెడ్డి మాస్టర్ ప్లాన్కు వ్యతిరేకంగా రైతులు వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. రైతుల ఉద్యమానికి రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. భూములు పోతాయన్న ఆందోళనతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. మరో రైతు ఆత్మహత్యాయత్నం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలో రైతుల భారీ ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా, జిల్లా కేంద్రం బంద్ ప్రోగ్రాములు సక్సెస్ అయ్యాయి. దీంతో రైతుల ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా చర్చగా మారింది. కామారెడ్డి పట్టణానికి మున్సిపల్ అధికారులు ఓ మాస్టర్ ప్లాన్ ముసాయిదా రూపొందించారు. దానిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అయితే ఈ మాస్టర్ ప్లాన్ కారణంగా భూములు పోతున్నాయన్న ఆందోళనతో 8 గ్రామాల రైతులు ఉద్యమం ప్రారంభించారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ను 2022 నవంబర్ చివరిలో ప్రకటించారు. ఇందులో చూపెట్టిన ఇండస్ట్రియల్ జోన్, గ్రీన్ జోన్, రీక్రియేషన్ జోన్, 100 ఫీట్లు, 80 ఫీట్ల రోడ్ల ప్రతిపాదనలపై ఆయా గ్రామాలకు చెందిన రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కామారెడ్డి మున్సిపాల్టీ పరిధిలోని అడ్లూర్, ఇల్చిపూర్, టెకిర్యాల్, లింగాపూర్, పాతరాజంపేట, రామేశ్వర్పల్లిలో పాటు సదాశివనగర్ మండలం అడ్లూర్ఎల్లారెడ్డికి చెందిన రైతులంతా రైతు ఐక్య కార్యచరణ కమిటీగా ఏర్పడ్డారు. మున్సిపాల్టీలో విలీనమైన లింగాపూర్, టెకిర్యాల్, అడ్లూర్, రామేశ్వర్పల్లి, ఇల్చిపూర్, పాతరాజంపేట గ్రామాలతో పాటు, సదాశివనగర్ లో బీఆర్ఎస్ కు పట్టుంది. కానీ, మాస్టర్ ప్లాన్పై ఈ గ్రామాల నుంచే వ్యతిరేకత వచ్చింది. కామారెడ్డి నుంచి కూడా ఈ సారి కేటీఆర్ పోటీ చేస్తున్నారు. దీంతో అక్కడ ప్రజల్లో ఉన్న అసంతృప్తికి సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకుని సమస్యలు పరిష్కరించాలనుకున్నారు. అందుకే వెంటనే.. మాస్టర్ ప్లాన్ రద్దు కోసం పోరాడిన జేఏసీని పిలిపించి మాట్లాడి.. మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తున్నట్లుగా చెప్పారు.

# బీసీ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలి

**జయభేరి, జడ్చర్ల, అక్టోబర్ 29**

బీసీ వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ బీసీ శ్రేణులకు పిలు పునిచ్చారు. జడ్చర్ల మండల పరిధిలోని , ఆలూరు,బూరుగుపల్లి,కిష్ణంపల్లి తదితర గ్రామాలలో పర్యటిస్తూ బీసీ చైతన్య సదస్సులో నిర్వహిస్తున్న , జడ్చర్ల మండల కమిటీ బీసీ సేన నాయకులు వివిధ గ్రామాలలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ 2018 ఎన్నికలలోబీసీలకు 34 అసెంబ్లీ సీట్లు కేటాయిస్తామని ఓడిపోయే చోట్ల 24 సీట్లు కేటాయించి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ పార్టీ, త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ 34 సీట్లు కేటాయిస్తామని, నమ్మబలికి, ప్రకటించిన వంద అసెంబ్లీ సీట్లలో బీసీలకు 20 లోపు స్థానాలు కేటాయించి రాజకీయంగా బీసీలను మరోసారి అణచివేశారని, మండి పడ్డారు. నెహ్రూ,ఇందిర గాంధీ, రాజీవ్ గాంధీ గార్ల ఆయంలో తొలిమలి మండల్ కమిషన్ నివేదికను తుంగ లో తొక్కి బీసీల హక్కులను కాల రాసిన వారి వారసుడు రాహుల్ గాంధీ బీసీలను మరోసారి మోసం చేయడానికి బీసీ కులాల గణన చేపడుతానని, హామీ ఇస్తున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గాని ఇతర రాష్ట్ర నాయకులు ఎవరు కూడా, బి సీ కులగణన కు అనుకూలంగా మాట్లాడటం లేదని కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక పార్టీ అనేదానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి శ్రీకారం చుట్టాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ ను నమ్మించి అసెంబ్లీ సీటు కేటాయించకుండా రేవంత్ రెడ్డి మోసగించారని, కాంగ్రెస్ పార్టీ ఓటమి జడ్చర్ల నియోజకవర్గం నుంచి ప్రారంభమవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోబీసీసేన జిల్లా ఉపాధ్యక్షులు ఆకులశ్రీనివాస్, మండల అధ్యక్షులు నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు,శ్రీశైలం, నాగరాజు, రామ్, ఆంజనేయులు, మల్లేష్ యాదవ్,పాండు రఘు తదితరులు పాల్గొన్నారు.

జయభేరి
సినిమా



## నవ్వులు పంచే జపాన్

కార్తీ కథానాయకుడిగా రూపొందిస్తున్న చిత్రం 'జపాన్'. రాజు మురుగన్ దర్శకుడు. ఎస్.ఆర్.ప్రకాశ్‌బాబు, ఎస్.ఆర్. ప్రభు నిర్మాతలు. కార్తీ 25వ చిత్రమిది. ట్రైలర్ లాంచ్ ఆదివారం చెన్నయ్‌లో గ్రాండ్‌గా జరిగింది. సూర్య, విశాల్, తమన్నా, ఆర్య, జయం రవి, లోకేశ్ కనకరాజ్, పా.రంజిత్ తదితరులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు.. ఇందులో కార్తీ బంగారు ఆభరణాలు కాజేసే దొంగగా కనిపిస్తారని, ఆయన నటన అన్ని వర్గాల ప్రేక్షకుల్నీ ఆకట్టుకునే రీతిలో ఉంటుందని, వాణిజ్యహంగులతో పాటు ఆద్యంతం హాస్య ప్రధానంగా అలరిస్తుందని మేకర్స్ తెలిపారు. అను ఇమ్మాన్యుయేల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సునీల్, విజయ్ మెల్టన్ ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి కెమెరా: ఎస్.రవివర్మన్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.



# క్రేజీ హీరోకు హీరోయిన్‌గా దేత్తడి హారిక

యూట్యూబ్‌లో దేత్తడి పిల్ల హారికా ఎక్కడా లేని క్రేజ్ తెచ్చుకున్న బ్యూటిఫుల్ అలేఖ్య హారిక హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. అది కూడా బేబి వంటి సూపర్ హిట్ మేకర్స్ తో కలిసి వర్క్ చేయనుంది.
యూట్యూబ్ ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా సుపరిచితం అయింది ముద్దుగుమ్మ అలేఖ్య హారిక. దేత్తడి హారిక అనే యూట్యూబ్ ఛానెల్‌లో వివిధ రకాల వీడియోలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.
అలా వచ్చిన ఫేమ్‌తో బిగ్ బాస్ తెలుగు నాలుగో సీజన్‌లో అవకాశం దక్కించుకుంది. బిగ్ బాస్ షోలో తనదైన ఆటతీరుతో మెప్పించి టాప్ 5లో నిలిచి సత్తా చాటింది ఈ బ్యూటిఫుల్ హారిక. బిగ్ బాస్ తర్వాత వరుడు కావలెను, శ్రీకారం వంటి సినిమాల్లో చిన్న పాత్రల్లో మెరిసింది అలేఖ్య హారిక. కానీ, అంతగా గుర్తింపు రాలేదు. అయితే, ఇప్పుడు ఏకంగా మెయిన్ హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది ఈ క్యూట్ బ్యూటి. యంగ్ అండ్ క్రేజీ హీరో సంతోష్ శోభన్ ప్రధాన కథానాయకుడిగా చేస్తున్న ఓ సినిమాలో అలేఖ్య హారిక హీరోయిన్‌గా చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రాన్ని బేబీ మూవీ డైరెక్టర్ సాయి రాజేష్, నిర్మాత ఎస్కేఎన్ కలిసి నిర్మిస్తున్నట్లు సమాచారం. డైరెక్టర్ సాయి రాజేష్ ఇప్పటికే బేబీ హీరోయిన్ వైష్ణవి చైతన్యకు పెద్ద అవకాశం ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు యూట్యూబర్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన హారికను హీరోయిన్‌గా పరిచయం చేయనున్నట్లుగా టాక్. తక్కువ బడ్జెట్‌లో ఈ సినిమాను తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే కథ, ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి అయినట్లు సమాచారం. అక్టోబర్ 30న సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. బిగ్ బాస్ ద్వారా అలరించిన హారిక యూట్యూబ్‌లో పలు కవర్ సాంగ్స్ చేస్తూ అట్రాక్ట్ చేస్తూ వచ్చింది. అప్పుడప్పుడు ఇన్ స్టా గ్రామ్‌లో హాట్ పోజులతో ఫొటోలు పోస్ట్ చేస్తూ హీట్ పెంచింది. హారిక హీరోయిన్‌గా ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## అదృష్ట నాయిక

అందం.. అభినయం.. అమాయకత్వం.. వెరసి ప్రియాంక అరుళ్ మోహన్. తొలి సినిమా 'గ్యాంగ్‌లీడర్' పెద్దగా ఆడకపోయినా అవకాశాలు మాత్రం ఆగలేదు ఈ అందాలబొమ్మకు. ఇప్పటికే తమిళంలో వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా జెండా పాతేసిన ప్రియాంక, తెలుగులో కూడా క్రైరీ అవకాశాలను సొంతం చేసుకుంటున్నది. ప్రస్తుతం తెలుగులో పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో కథానాయికగా నటిస్తూ బిజీబిజీగా ఉన్న ప్రియాంకను మరో క్రేజీ ఆఫర్ తలుపు తట్టినట్టు విశ్వసనీయ సమాచారం. రవితేజ కథానాయకుడిగా, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న చిత్రంలో ప్రియాంక ఎంపికైనట్టు తెలుస్తున్నది. కథ రీత్యా ఇందులో ఇద్దరు నాయికలు కాగా ఓ నాయికగా ప్రియాంకను తీసుకున్నారట మేకర్స్. ఇందులో ప్రియాంక పాత్ర ఫన్నీగా, బబ్లీగా ఉంటుందని తెలుస్తున్నది. అయితే.. ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటనైతే రాలేదు. రవితేజ, గోపీచంద్‌ల బ్లాక్‌బాస్టర్ హిట్ 'క్రాక్'ని మించే స్థాయిలో ఈ సినిమా కథ ఉందని సినీవర్గాల సమాచారం.



## దానికి నేను బాధ్యురాలిని కాదు

కాలం కలిసొస్తే చాలు.. అవకాశాలు వాటంతటఅవే నడుచుకుంటూ వచ్చేస్తాయి. ఇక్కడ సక్సెస్‌లతో పనిలేదు. అదృష్టం ఉంటేచాలు. 'రొమాంటిక్' బ్యూటీ కేతికా శర్మనే తీసుకోండి.. కెరీర్ మొదలైనప్పట్నుంచి ఒక్కటంటే ఒక్క హిట్టుకూడా లేదు. కానీ అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలు. సోషల్ మీడియాలో మాత్రం కేతిక పెద్ద స్టార్. ఇటీవల తన ఇన్‌స్టాలో లైవ్ మీటింగ్ నిర్వహించిన ఈ అందాలబొమ్మను తన సక్సెస్‌ల గురించి అడిగి ఓ అభిమాని ఇరిటేట్ చేశారు. ఆమె స్పందిస్తూ 'నా సినిమాలు ఆడకపోతే నాదెలా బాధ్యతవుతుంది. నేను నటిగా ఫెయిల్ అయితే అప్పుడు నాది బాధ్యత. పనిచేసుకుంటూ పోవటమే నాకు తెలుసు. ఇక సక్సెస్ అంటరా.. కాస్త లేటైనా అదే వస్తుంది' అని చెప్పుకొచ్చింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com